## విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

96667 32777

ప్రభాత సూర్య
www.suryaa.news



# ప్రభాత సూర్య

www.suryaa.news

తెలుగు జాతీయ దిన పత్రిక

వేల రూ.5/ - పేజీలు : 8 గురువారం 12 జూన్ 2025 సంపుటి: 01, సంచిక : 36

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## 'రేవంత్ పార్టీని వీడాలనుకుంటున్నారు'

త్వరలో మహారాష్ట్ర తరహాలో ప్రభుత్వం ఏర్పాటుచేసే యోచన

ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్

**న్యూఢిల్లీ:** ఇటీవల నిర్వహించిన ఒక కార్యక్రమంలో 'నా స్కూల్ బీజేపీ, నా కాలేజీ టీడీపీ, నా ఉద్యోగం రాహుల్ దగ్గర' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధిష్టానం గుర్రుగా ఉందని, సీఎం పదవి నుంచి ఆయనను తప్పించాలనుకుంటోందని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు. ఒకవేళ అధిష్టానం ఆ నిర్ణయం తీసుకుంటే 25%-%30 మంది ఎమ్మెల్యేలతో రేవంత్ కాంగ్రెస్‌ను వీడేందుకు సన్నాహాలు చేస్తున్నారని, మహారాష్ట్ర తరహాలో ప్రభుత్వ ఏర్పాటు చేయాలనుకుంటున్నారని, త్వరలో ఇది జరగబోతుందని చెప్పారు. మంగళవారం ఢిల్లీలో పాల్ విలేకరులతో మాట్లాడారు.



## కుర్చీ కోసం యూనస్ పాట్లు

- బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం
- బంగ్లాదేశ్‌లో అధికారం వీడని మహమ్మద్ యూనస్
- వివాదాస్పద ఆర్డినెన్స్‌లతో ప్రజాస్వామ్య విలువల ఉల్లంఘన
- తీవ్రంగా క్షీణిస్తున్న పత్రికా స్వేచ్ఛ, జర్నలిస్టులపై నిర్బంధం
- అవామీ లీగ్‌పై నిషేధం.. రాజకీయ కక్ష సాధింపేనన్న ఆరోపణలు
- ఎన్నికల వాయిదాతో యూనస్‌పై పెరుగుతున్న ప్రజా వ్యతిరేకత
- మయన్మార్ కారిడార్ ప్రతిపాదనతో ప్రభుత్వానికి ఎదురుదెబ్బ

# సామాజిక న్యాయంతో కేబినెట్ కూర్పు



- ఢిల్లీలో కేవలం కర్ణాటకలో కులగణనపై మాత్రమే చర్చించాం
- డిప్యూటీ సీఎం, పీసీసీ చీఫ్ లేకుండా శాఖలపై చర్చ ఎలా ఉంటుంది?
- మీడియాతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- తెలంగాణ అభివృద్ధికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డే ప్రధాన అడ్డంకి అన్న సీఎం
- తాను ఉన్నంతకాలం కాంగ్రెస్‌లోకి కేసీఆర్ కుటుంబాన్ని రానివ్వనని వ్యాఖ్య

న్యూఢిల్లీ

'కర్ణాటకలో చేపట్టే కులగణన అంశంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో చర్చించేందుకే ఢిల్లీకి వచ్చా. రాష్ట్రంలో మంత్రులకు శాఖల కేటాయింపుపై పెద్దగా చర్చ జరగలేదు. డిప్యూటీ సీఎం, పీసీసీ అధ్యక్షుడు లేకుండా శాఖల కేటాయింపుపై ఎలా చర్చిస్తాం? తెలంగాణ చేసింది కేవలం కులగణన సర్వే మాత్రమే కాదు. సామాజిక, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, ఉపాధి, విద్య అంశాల సర్వే. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి వ్యక్తిగత డేటా పూర్తిగా మా వద్ద ఉంది. 97 శాతం మంది సర్వేలో పాల్గొన్నారు. సర్వే చేయడంతో ఆగిపోకుండా ఆ మేరకు సామాజిక న్యాయంతో రాష్ట్ర కేబినెట్ కూర్పు చేశాం. చరిత్రలోనే తొలిసారి సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ జనాభాలో 15 శాతం ఉన్న ఎస్సీలకు 27 శాతం - మిగతా2లో



## కాంగ్రెస్ పార్టీని చీల్చేందుకు మోదీ ప్రభుత్వం కుట్ర

- కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే తీవ్ర విమర్శలు
- మోదీ 11 ఏళ్ల పాలనలో 33 తప్పులు చేశారని ఖర్గే వ్యాఖ్య
- అబద్ధాలతో దేశ యువతను ప్రధాని మోసం చేశారని ధ్వజం
- ప్రతిపక్షానికి డిప్యూటీ స్పీకర్ పదవి వ్వకపోవడంపై తీవ్ర అసంతృప్తి

3



## న్యాయ క్రియాశీలత... న్యాయ ఉగ్రవాదంగా మారకూడదు

- కోర్టులు తమ పరిమితులు దాటకూడదని హితవు
- ప్రాథమిక హక్కుల పరిరక్షణలో శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలు విఫలమైతేనే కోర్టుల జోక్యం
- న్యాయ సమీక్షాధికారం చాలా అరుదుగా వినియోగించాలని సూచన



## 10 వేల మందికి శిక్షణ

- స్ప్రింగ్ సెమీ కండక్టర్స్ అంగీకారం
- మంత్రి శ్రీధర్‌బాబుతో దిగ్గజ కంపెనీల ప్రతినిధుల భేటీ
- సెమీ కండక్టర్స్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి శ్రీధర్‌బాబు

## రెండేళ్లలో ఎస్ఎల్‌బీసీని పూర్తి చేస్తాం

- సొరంగం పనుల పునరుద్ధరణకు ప్రత్యేక చర్యలు
- సైనిక హెలికాప్టర్ల సాయంతో ఎలక్ట్రోమాగ్నటిక్ సర్వే నిర్వహిస్తాం
- రక్షణ శాఖ సహాయం కోరాం...
- కేంద్రం అంగీకరించింది: ఉత్తమ్



న్యూఢిల్లీ

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగాన్ని రెండేళ్లలో పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. సొరంగం ప్రమాద మృతుల కుటుంబాలను అన్నివిధాలా ఆదుకున్నామని, ప్రమాదాలు పునరావృతం కాకుండా పటిష్ఠ ప్రణాళికతో ముందుకెళుతున్నామని చెప్పారు. బుధవారం ఢిల్లీలో ఆయన రక్షణ శాఖ అధికారులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అనంతరం తెలంగాణ భవన్‌లో విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం నిడివి 44 కిలోమీటర్లు ఉండగా, ఇప్పటికే 35 కి.మీ. మేర పనులు పూర్తయ్యాయని తెలిపారు. మరో 9 కి.మీ. అటవీ ప్రాంతంలో ఉండడంతో ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ సహాయం కోరగా అంగీకరించారని - మిగతా2లో



## 'గాలి' జైలు శిక్ష రద్దు

- ఓబుళాపురం కేసులో కర్ణాటక ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డికి ఊరట
- ఆయనతోపాటు మరో ముగ్గురు నిందితులకు జైలు శిక్ష రద్దుతోపాటు బెయిల్ మంజూరు
- సీబీఐ కోర్టు తీర్పును కొట్టేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు
- తీర్పుతో గాలి అసెంబ్లీ సభ్యత్వం పునరుద్ధరణ!



## కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

- గడ్డం వివేక్- కార్మిక, మైనింగ్ శాఖలు
- వాకిటి శ్రీహరి- పశుసంవర్ధక, స్పోర్ట్ అండ్ యూత్ శాఖలు
- అడ్లూరి లక్ష్మణ్- ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ
- ఈ మేరకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ

హైదరాబాద్

తెలంగాణ కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై ఉత్కంఠకు తెరపడింది. ముగ్గురు కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు జరిగింది. ఈ మేరకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. గడ్డం వివేక్- కార్మిక, మైనింగ్ శాఖలు వాకిటి శ్రీహరి- పశుసంవర్ధక, స్పోర్ట్ అండ్ యూత్ శాఖలు అడ్లూరి లక్ష్మణ్- ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ కాగా, ఎవరికి ఏ శాఖ కేటాయిస్తారనే దానిపై పార్టీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై కాంగ్రెస్ అధిష్టానం పెద్ద కసరత్తే చేసింది. పార్టీలో - మిగతా2లో

## కేబినెట్ ఆమోదంతోనే..



- కాళేశ్వరం నిర్మాణంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు మాజీ సీఎం కేసీఆర్ స్పష్టీకరణ
- సాంకేతిక అంశాలపై ఇంజనీర్లు, నిపుణులు నిర్ణయాలు తీసుకున్నారు
- 152 మీటర్ల ఎత్తులో తుమ్మిడిహట్టి బరాజ్ నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదు
- అక్కడ నీటి లభ్యత సైతం లేదని సీడబ్ల్యూసీ తేల్చింది
- తుమ్మిడిహట్టికి బదులుగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లు నిర్మించాలని వ్యాప్కోస్ సూచించింది.... ఈ నేపథ్యంలోనే 'ప్రాణహిత-చేవెళ్ల' రీఇంజనీరింగ్ చేపట్టాం

హైదరాబాద్

'కాళేశ్వరం ఎత్తిపోతల పథకం భారీ ప్రాజెక్టు. దీనికి సంబంధించిన నిర్ణయాలన్నీ రాష్ట్ర మంత్రివర్గ ఆమోదంతోనే తీసుకున్నాం. సాంకేతికపరమైన అంశాలపై ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు నిర్ణయాలు తీసుకున్నారు. కాళేశ్వరం కట్టాలని తొలుత రాజకీయ నిర్ణయం మేమే (ప్రభుత్వం) తీసుకున్నాం. తుమ్మిడిహట్టికి బదులుగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లు నిర్మించాలని అంతర్జాతీయ ఖ్యాతి గడించిన కేంద్ర ప్రభుత్వ సంస్థ వ్యాప్కోస్ సూచించింది..' అని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ - మిగతా2లో



## శాసనసభ సమావేశాల్లోపే విత్తనచట్ట ముసాయిదా

సిద్ధం చేయాలని మంత్రి తుమ్మల ఆదేశం

హైదరాబాద్

వచ్చే శాసనసభ సమావేశాల్లోపు విత్తనచట్టం ముసాయిదాను సిద్ధం చేయాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. కల్తీ విత్తనాల విషయంలో చాలా కఠినంగా వ్యవహరించాలని, విత్తన కంపెనీలను కూడా చట్టం పరిధిలోకి తెచ్చి విత్తనోత్పత్తి రైతులు నష్టపోయిన సందర్భాలలో - మిగతా2లో

# సామాజిక న్యాయంతో కేబినెట్ కూర్పు

-మొదటిపేజీ తరువాయి

పదవులిచ్చాం. 4 మంత్రి పదవులతో పాటు స్పీకర్ పదవి ఎస్సీలకిచ్చాం. ఎస్టీలకు ఒక మంత్రి పదవి, డిప్యూటీ స్పీకర్ అవకాశం ఇచ్చాం. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో 8 మంది రెడ్లు, 4 వెలమలకు మంత్రులుగా అవకాశమిచ్చి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కేవలం మూడు మంత్రి పదవులే ఇచ్చారు..' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. పార్టీ అధిష్టానంతో భేటీ నిమిత్తం మూడ్రోజుల కిందట ఢిల్లీ వచ్చిన సీఎం.. బుధవారం తన అధికారిక నివాసంలో మీడియాతో చిట్‌చాట్ చేశారు. ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే..

**స్థానిక సంస్థల్లోనూ 42 శాతం రిజర్వేషన్లు**

సామాజిక న్యాయానికి పెద్దపీట వేసే పార్టీగా స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ 42 శాతం రిజర్వేషన్లను పార్టీ పరంగా అమలు చేస్తాం. ఈ మేరకు ఇతర పార్టీలను కూడా కోరతాం. కేంద్రం ఆమోదిస్తే అధికారికంగానూ అమలు చేస్తాం.కులగణన ఆధారంగా నిమ్న వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించే విషయమై జస్టిస్ సుదర్శన్‌రెడ్డి కమిటీని నియమించాం. ఆ కమిటీ సిఫారసుల మేరకు ముందుకు వెళతాం. స్థానిక సంస్థల ఎన్నికలు కోర్టులో కేసులు తేలిన వెంటనే నిర్వహిస్తాం.

**ప్రక్షాళన ప్రచారంలో నిజం లేదు**

పాత మంత్రుల్లో ఎవరైనా తమకు పనిభారం ఎక్కువగా ఉందని చెబితే, వారి శాఖల మార్పుపై నిర్ణయం తీసుకుంటాం. రాష్ట్ర మంత్రివర్గంలోకి కొత్తగా చేరిన వారికి తన వద్ద ఉన్న శాఖలను పంచుతా. శాఖల ప్రక్షాళనపై జరుగుతున్న ప్రచారంలో నిజం లేదు. నా వద్ద 12 శాఖలు ఉన్నాయి. వీటినే కొత్త మంత్రులకు పంచాలని భావిస్తున్నా. మిగతా వారివద్ద ఏయే శాఖలున్నాయి, ఎక్కువ శాఖలున్న మంత్రులు ఎవరిపైనైనా పని భారం ఉందా? అన్న దానిపై



చర్చిస్తాం. ఎవరైనా పనిభారం ఉందంటే శాఖలను మారుస్తాం. హైదరాబాద్‌లో అందరితో మాట్లాడి నిర్ణయం చేస్తాం.

**'కాళేశ్వరం'పై రెండ్రోజుల్లో ప్రజల ముందుకు..**

కాళేశ్వరం అక్రమార్కులపై కచ్చితంగా చర్యలుంటాయి. రెండ్రోజుల్లో హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టి కాళేశ్వరంపై నా అభిప్రాయాన్ని, గతంలో జరిగిన తప్పిదాలను ప్రజల ముందు ఉంచుతా. కాళేశ్వరం ప్రాజెక్టును అప్పటి ప్రభుత్వం ఏటీఎంలా మార్చుకుందని ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలు ఆరోపణలు చేస్తే, ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ మాత్రం కాళేశ్వరంలో అంతా బాగానే ఉందని చెప్పడం ఏంటి? రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డే వంద శాతం అడ్డంకి. తెలంగాణ సమస్యలపై ఆయన కేంద్ర కేబినెట్‌లో ఒక్కసారైనా మాట్లాడారా? రాష్ట్రానికి ఒక్క ప్రాజెక్టు కూడా తీసుకురాలేదు. నిర్మలా సీతారామన్ చెన్నైకి, ప్రల్హాద్ జోషి కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారు. అలాంటిది తెలంగాణ మెట్రోకు కిషన్‌రెడ్డి ఎందుకు అడ్డుపడుతున్నారు? కేటీఆర్ వ్యతిరేకిస్తున్నారు కాబట్టే కిషన్‌రెడ్డి కూడా వ్యతిరేకిస్తున్నారు. తెలంగాణకు సంబంధించిన పెండింగ్ అంశాలపై రివ్యూ జరుపుతానంటే హైదరాబాద్ సచివాలయంలో లేదంటే.. ఢిల్లీలో.. ఎక్కడైనా అధికారులతో కలిసి సమీక్షకు నేను రెడీ.

**కేసీఆర్ ఫ్యామిలీ రాష్ట్రానికి శత్రువులు**

కేసీఆర్ కుటుంబం రాష్ట్రానికి దుష్మన్లు (శతువులు). వారిని, బీఆర్ఎస్ నేతలను నేను ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునేది లేదు. కేసీఆర్ ఫ్యామిలీ కొరివి దెయ్యాల ఫ్యామిలీ అని గతంలోనే చెప్పా. కేటీఆర్, హరీశ్‌రావు, కవిత అసెంబ్లీ రౌడీ సినిమాలో 'బాషా'బ్యాచ్ లాంటివాళ్ళు. వాళ్ల కుటుంబ పంచాయితీ ఆ సినిమా మాదిరిగానే ఉంది. మీడియా దృష్టిని తమ వైపు తిప్పుకునేందుకు డ్రామాలు ఆడుతున్నారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని కవిత చెప్పింది. ఇప్పటివరకూ దానిపై కేసీఆర్ మాట్లాడలేదు.

**అసమానతలున్నంత కాలం నక్సలిజం అంతం కాదు**

నక్సలిజం సామాజిక సమస్య. దేశంలో సామాజిక అసమానతలున్నంత కాలం నక్సలిజం అంతం కాదు. ఎవరూ అంతం చేయలేరు. సామాజిక అసమానతలను తొలగించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో చర్యలను చేపట్టింది. ప్రధానిగా ఇందిరాగాంధీ భూ సంస్కరణలు తీసుకువచ్చారు. 'దున్నేవాడిదే భూమి'అనే నినాదం ఆదర్శంగా తెలంగాణలో నిరుపేదలకు లక్షల ఎకరాలు పంచారు. ఇళ్లు కట్టించారు. వీటివల్ల నక్సలిజం తగ్గింది. కులగణన సర్వే అమలుతోనూ నక్సలిజం తగ్గుతుంది.

# కేబినెట్ ఆమోదంతోనే..

-మొదటిపేజీ తరువాయి

నిర్వహిస్తున్న జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్.. బుధవారం బీఆర్‌కేఆర్ భవన్‌లోని కార్యాలయంలో నిర్వహించిన క్రాస్ ఎగ్జామినేషన్‌లో ఆయన 115వ సాక్షిగా పాల్గొన్నారు. కమిషన్ అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు.

**తుమ్మిడిహట్టి వద్ద సాధ్యం కాకపోవడం వల్లే..**

కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బరాజ్‌ల నిర్మాణంపై నిర్ణయం ఎవరిది అని కమిషన్ ప్రశ్నించగా, కేసీఆర్ సుదీర్ఘ వివరణ ఇచ్చారు. 'ప్రాణహిత%–%చేవెళ్ల ప్రాజెక్టు కింద తుమ్మిడిహట్టి వద్ద 152 మీటర్ల ఎత్తులో బరాజ్ నిర్మాణాన్ని నాటి మహారాష్ట్ర సీఎం పృథ్వీరాజ్ చవాన్ తీవ్రంగా వ్యతిరేకించారు. తర్వాత బీజేపీ అధికారంలోకి వచ్చాక సీఎం దేవేంద్ర ఫడ్నవిస్‌ను నేను స్వయంగా కలిసి 152 మీటర్ల ఎత్తులో బరాజ్ నిర్మాణానికి సహకరించాలని కోరితే ససేమిరా అన్నారు. 148 మీటర్ల ఎత్తులో నిర్మిస్తే సహకరిస్తామన్నారు. ప్రాణహిత%–%చేవెళ్ల కింద 160 టీఎంసీలను తరలించాల్సి ఉండగా, తుమ్మిడిహట్టి వద్ద అంత నీటి లభ్యత లేదని కేంద్ర జల సంఘం లేఖ రాసింది. ఈ పరిస్థితుల్లో తుమ్మిడిహట్టి వద్ద బరాజ్ నిర్మాణం సాధ్యం కాకపోవడం వల్లే ప్రాణహిత%–%చేవెళ్ల ప్రాజెక్టు రీఇంజనీరింగ్ చేపట్టాం. ప్రత్యామ్నాయాలపై వ్యాప్కోస్ ఆధ్వర్యంలో లైడార్ సర్వే చేయించగా.. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వద్ద మూడు బరాజ్‌లు నిర్మించాలని సిఫారసు చేసింది. బొగ్గు గనులు ఉండడంతో మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీళ్లను తరలించడం సాధ్యం కాదని తేల్చింది. అందుకే మూడు బరాజ్‌లు నిర్మించి ఎల్లంపల్లికి నీళ్లను ఎత్తిపోయాలనే నిర్ణయం జరిగింది. మేడిగడ్డ వద్ద 230 టీఎంసీల జలాల లభ్యత ఉందని వ్యాప్కోస్ తేల్చింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన అన్ని రకాల అనుమతులను కేంద్రం నుంచి తీసుకున్నాం. బరాజ్‌ల నిర్మాణానికి రాష్ట్ర మంత్రివర్గ ఆమోదం ఉంది. మంత్రివర్గ ఆమోదంతోనే ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని నిర్ణయాలు జరిగాయి..' అని కేసీఆర్ చెప్పారు.

**ఆ నిర్ణయాలన్నీ ఇంజనీర్లవే...**

బరాజ్‌ల లొకేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందా? అని కమిషన్ ప్రశ్నించగా.. ఇంజనీర్లు, సాంకేతిక బృందం తీసుకుందని కేసీఆర్ బదులిచ్చారు. 'కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో 4 వేల మంది ఇంజనీర్లు పాల్గొన్నారు. బరాజ్‌ల నుంచి పంప్‌హౌస్‌ల ద్వారా నీళ్లను ఎత్తిపోసేందుకు అవసరమైన స్థాయిల్లో నిల్వలను కొనసాగించే అంశంపై ఇంజనీర్లే నిర్ణయం తీసుకున్నారు. సాంకేతిక అంశాల్లో నిర్ణయాలన్నీ ఇంజనీర్లే తీసుకున్నారు. మంత్రివర్గ ఆమోదంతో కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్ (కేఐపీసీఎల్) ఏర్పాటుకు అనుమతిచ్చాం. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధుల కొరత ఉండడంతో రుణాల సమీకరణ కోసం దీనిని ఏర్పాటు చేశాం. ప్రాజెక్టుకు ఆదాయం సమకూరే వరకు రుణాల తిరిగి చెల్లింపు బాధ్యత ప్రభుత్వానిదే..' అని మాజీ సీఎం చెప్పారు.

**బరాజ్‌ల నిర్వహణకు రూ.280 కోట్ల నిధులిచ్చాం..కానీ**

మేడిగడ్డ బరాజ్ కుంగిపోవడం, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లలో సీపేజీ ఏర్పడడం వెనక నిర్వహణ, పర్యక్షణ లోపాలు సైతం ఉన్నట్టు వచ్చిన ఆరోపణలపై కేసీఆర్ స్పందించారు. బరాజ్‌ల నిర్వహణ, పర్యవేక్షణ కోసం రూ.280 కోట్లను కేటాయిస్తూ 2020లో తమ ప్రభుత్వం జారీ చేసిన జీవో 45 ప్రతిని కమిషన్‌కు అందజేశారు. నిధులు మంజూరు చేసినా ఇంజనీర్లు వాడుకోలేదని కేసీఆర్ చెప్పినట్టు సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టు పనుల్లో నాణ్యత పర్యవేక్షణకు ప్రత్యేకంగా ఓ క్వాలిటీ కంట్రోల్ డివిజన్‌నే ఏర్పాటు చేశామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన ఆరోపణలను తిప్పికొడుతూ రూపొందించిన ఓ పుస్తకాన్ని కూడా కమిషన్‌కు కేసీఆర్ అందజేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు ఇటీవల విలేకరుల సమావేశంలో ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌నే పుస్తక రూపంలోకి మార్చి కమిషన్‌కు ఇచ్చారు.

**సిబ్బందిని, మీడియాను బయటకు పంపించి..**

క్రాస్ ఎగ్జామినేషన్‌లో భాగంగా ఇప్పటివరకు హాజరైన ఇతర సాక్షులందరినీ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ కార్యాలయ అధికారులు, సిబ్బంది, మీడియా ప్రతినిధుల సమక్షంలో బహిరంగంగానే ప్రశ్నించింది. అయితే అనారోగ్య సమస్యల కారణంగా బహిరంగ విచారణలో పాల్గొనలేనని, తనను ప్రశ్నించేటప్పుడు ఎవరినీ అనుమతించరాదని కేసీఆర్ చేసిన విజ్ఞప్తిపై కమిషన్ సానుకూలంగా స్పందించింది. కోర్టు హాలు నుంచి అందరినీ బయటకు పంపించి 'ఇన్ కెమెరా' విధానంలో (కేవలం కేసీఆర్, కమిషన్ కార్యదర్శి మాత్రమే ఉన్నప్పుడు) క్రాస్ ఎగ్జామినేషన్ నిర్వహించింది. జస్టిస్ ఘోష్ అడిగే ప్రశ్నలు, కేసీఆర్ ఇచ్చే సమాధానాలను కంప్యూటర్‌పై టైప్ చేసేందుకు కమిషన్ కార్యదర్శిని అనుమతించారు.

**18 ప్రశ్నలు...50 నిమిషాలు**

మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన విచారణ సుమారు 50 నిమిషాల పాటు సాగి 12.50 గంటలకు ముగిసింది. కేసీఆర్‌కు కమిషన్ 18 ప్రశ్నలు వేసినట్టు తెలిసింది. కేసీఆర్‌ను కమిషన్ కార్యాలయానికి తోడ్కొని వచ్చిన వారిలో మాజీ మంత్రులు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎంపీ సంతోష్ తదితరులు ఉన్నారు.

**ముగిసిన క్రాస్ ఎగ్జామినేషన్**

కాళేశ్వరం ప్రాజెక్టు బరాజ్‌ల నిర్మాణంపై విచారణలో భాగంగా జస్టిస్ ఘోష్ కమిషన్ చేపట్టిన క్రాస్ ఎగ్జామినేషన్ ప్రక్రియ బుధవారంతో ముగిసింది. మేడిగడ్డ బరాజ్ 2023 అక్టోబర్ 21న కుంగిపోగా.. అన్నారం, సుందిళ్ల బరాజ్‌లలో సైతం లోపాలు బయటపడ్డాయి.

ఈ మూడు బరాజ్‌ల నిర్మాణంలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై విచారణ కోసం 2024 మార్చి 14న సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్‌తో రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసింది. దీంతో నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు, పలువురు ఐఏఎస్‌లు, మాజీ ఐఏఎస్‌లు, మాజీ మంత్రులకు కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్ నిర్వహించింది. కమిషన్ గడువు వచ్చే నెలాఖరుతో ముగియనుండగా, ఆ లోగానే ప్రభుత్వానికి నివేదిక సమర్పించే అవకాశం ఉంది.

# కారును ఢీకొట్టిన ట్రావెల్స్ బస్సు.. ముగ్గురు యువకుల మృతి

యాచారం, మూసాపేట

స్నేహితుడి పుట్టిన రోజు వేడుకలకు వెళ్లి తిరుగు ప్రయాణమైన యువకులు ప్రయాణిస్తున్న కారును ఓ ట్రా వెల్స్ బస్సు ఢీకొనడంతో ముగ్గురు మరణించగా, నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలం గుడిబండకు చెందిన వాస సాయితేజ, పవన్‌కుమార్, రాఘవేందర్, శివకుమార్‌గౌడ్, సాయికుమార్, మేకల సందీప్, శివకుమార్ స్నేహితులు, దాయాదులు. వీరంతా హైదరాబాద్‌లో ఉద్యోగాలు చేసుకుంటున్నారు. అయితే, తమ స్నేహితుడు వాస శివకుమార్ పుట్టినరోజు వేడుకల కోసం వీరంతా మంగళవారం నల్లగొండ జిల్లా దేవరకొండ సమీపంలోని వైజాగ్‌కాలనీకి వెళ్లారు. వేడుకల అనంతరం తిరిగి వస్తుండగా అర్ధరాత్రి యాచారం మండలం మాల్ వద్ద వీరి కారును ఎదురుగా వస్తున్న ట్రావెల్స్ బస్సు బలంగా ఢీకొట్టింది. దీంతో కారులోని ఏడుగురిలో సాయితేజ(24), పవన్‌కుమార్ (26), రాఘవేందర్ (22) అక్కడికక్కడే మరణించారు. తీవ్రంగా గాయపడిన నలుగురిని ఆస్పత్రులకు తరలించారు. మృతుల్లో ఒకరైన పవన్ కుమార్(26)కు భార్య వరలక్ష్మి, కుమార్తె దీక్షిత(1), తల్లిదండ్రులు ఉన్నారు. కాంక్రీట్ మిషన్ ఆపరేటర్‌గా పని చేసే పవనే ఆ కుటుంబానికి ఆధారం. పవన్ భార్య వరలక్ష్మి ప్రస్తుతం నిండు గర్భిణి. ఇక, సాయితేజ డ్రైవర్‌గా,



రాఘవేందర్ కోళ్ల పరిశ్రమలో పని చేస్తున్నారు.

## రెండేళ్లలో ఎస్ఎల్‌బీసీని పూర్తి చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

చెప్పారు. ఆ ప్రాంతం పులుల అభయారణ్యంగా ఉన్నందున ఎలక్ట్రోమాగ్నటిక్ సర్వే చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. దీనికోసం కల్నల్ పరీక్షిత్ మెహరా, సరిహద్దు రోడ్డు సంస్థ మాజీ డీజీ జనరల్ హర్పాల్ సింగ్‌ను డిప్యుటేషన్‌పై తెలంగాణకు పంపేందుకు కేంద్రం అంగీకరించిందని తెలిపారు. తెలంగాణ నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శిగా పరీక్షిత్ మెహరా రెండేళ్లపాటు కొనసాగుతారని చెప్పారు. ఎస్ఎల్‌బీసీతో పాటు దేవాదుల, సీతారామ తదితర ప్రాజెక్టుల పనుల్లో ఆయన సేవలను వినియోగించుకుంటామన్నారు. జనరల్ హర్పాల్ సింగ్ గౌరవ సలహాదారుగా ఉంటారన్నారు. డెన్మార్క్ నుంచి అత్యాధునిక ఎలక్ట్రోమాగ్నటిక్ సర్వే పరికరాలు తీసుకొస్తున్నామని చెప్పారు. వాటిని హెలికాప్టర్‌కు అమర్చి సొరంగం నిడివి 44 కి.మీ మేర భూమి లోపల కిలోమీటరు వరకు పరిస్థితిని తెలుసుకుంటామన్నారు. ఈ సర్వే ద్వారా సొరంగం వాస్తవ పరిస్థితిని అంచనా వేయొచ్చన్నారు. 9 కి.మీ. మేరకే సొరంగం పనులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని మొత్తం 44 కి.మీ. సర్వే చేయాలని నిర్ణయించామని తెలిపారు. జూలై 12 నుంచి సర్వే ప్రారంభమవుతుందని, వారం రోజుల్లో పూర్తి చేస్తామన్నారు.

## శాసనసభ సమావేశాల్లోపే విత్తనచట్ట ముసాయిదా

-మొదటిపేజీ తరువాయి

ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కేటాయింపుల మేరకు ఎరువులు సరఫరా చేయకపోవడంపై ఎరువుల కంపెనీల ప్రతినిధులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వానాకాలం సీజన్‌లో ఎరువులు, విత్తనాల పంపిణీపై బుధవారం ఆయన సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "రాష్ట్రంలోని అన్ని మండలాల్లో రైతుల అవసరాలకు తగ్గట్టు ఎరువులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. ప్రతి జిల్లాలోను ఈ నెలకు సరిపడా ఎరువులనే కాకుండా, వచ్చే నెలకు అవసరమయ్యే వాటిని కూడా ముందస్తుగానే జిల్లా కేంద్రంలో నిల్వ చేయాలి" అని సూచించారు. ధరల లోటు చెల్లింపు పథకంపై అధ్యయనం: పత్తి కొనుగోళ్లలో మద్దతు ధర స్థానంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ధరల లోటు చెల్లింపు పథకం(ప్రైస్ డెఫిషియెన్సీ పేమెంట్ స్కీం)పై అధ్యయనం చేయాలని, దాని వల్ల కలిగే లాభనష్టాలను నివేదించాలని మార్కెటింగ్ శాఖ సంచాలకుడిని మంత్రి తుమ్మల ఆదేశించారు. దీనిపై బుధవారం ఆయన అత్యవసర సమీక్ష నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లాను ప్రయోగాత్మకంగా ఎంపిక చేసిన నేపథ్యంలో 19న నీతి ఆయోగ్ సమావేశం నిర్వహిస్తున్నందుకు అంతకంటే ముందే నివేదిక రూపొందించాలన్నారు. సీఎం ఆదేశాల మేరకు కొహెడ మార్కెట్ యార్డు నిర్మాణం చేపట్టి వచ్చే మామిడి సీజన్ వరకు రైతులకు అందుబాటులోకి తేవాలని సూచించారు.

## 10 వేల మందికి శిక్షణ

హైదరాబాద్

ప్రపంచంలోనే తెలంగాణను నైపుణ్య రాజధానిగా మార్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్న యూకేకు చెందిన సెమీ కండక్టర్ దిగ్గజ సంస్థ ఆర్మ్ హోల్డింగ్స్ సంస్థ ప్రతినిధులతో ఆయన బుధవారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో భేటీ అయ్యారు. పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో ఉన్న అనుకూలతలు, పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను ఈ సందర్భంగా వివరించారు. "సెమీ కండక్టర్ల తయారీ, డిజైనింగ్‌లో దిగ్గజ సంస్థగా ఉన్న ఆర్మ్ హోల్డింగ్స్.. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపించడం మా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం. తెలంగాణ రైజింగ్‌లో భాగమయ్యేందుకు ముందుకొచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు. పరిశ్రమ ఏర్పాటులో అన్ని రకాలుగా అండగా ఉంటాం. మాకున్న పెద్ద ఆస్తి యువత. వారిలో ప్రతిభకు కొదువ లేదు. కొంచెం సానబెడితే మెరికల్లా తయారవుతారు. పరిశ్రమలకు అవసరమైన రెడిమేడ్ మానవ వనరులను అందించే బాధ్యతను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా మా ప్రభుత్వం తీసుకుంది. సెమీ కండక్టర్ల తయారీ, డిజైనింగ్‌లో ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా తెలంగాణ యువతను తీర్చిదిద్దేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఈ ప్రయాణంలో మీరు కూడా భాగస్వాములు కావాలన్నది మా ఆకాంక్ష. 10వేల మంది యువతకు శిక్షణనిచ్చే బాధ్యతను తీసుకోవాలి" అని మంత్రి శ్రీధర్‌బాబు కోరారు. ఈ సమావేశానికి హాజరైన మలేసియాకు చెందిన దిగ్గజ సంస్థ స్ప్రింగ్ సెమీ కండక్టర్స్ సీఈవో కెన్ కూ మాట్లాడుతూ.. "మా వంతుగా ఇక్కడి యువతను సెమీ కండక్టర్ల తయారీ, డిజైనింగ్‌లో అత్యుత్తమ మానవ వనరులుగా తీర్చిదిద్దేలా ప్రత్యేక కరిక్యులమ్ రూపొందిస్తాం. విద్యా సంస్థల సహకారంతో ఆరు నెలలు ఇక్కడ శిక్షణ.. మిగిలిన కాలం తైవాన్, దక్షిణ కొరియా, జపాన్ తదితర దేశాల్లో ఇంటర్న్‌షిప్ చేసేందుకు అవకాశం కల్పిస్తాం. టీ కన్సల్ట్ సహకారంతో 2030 నాటికి 10వేల మంది యువతకు శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తాం" అని తెలిపారు. ఈ సమావేశంలో టీ కన్సల్ట్ ఛైర్మన్ సందీప్‌కుమార్ మక్తాలా, వరల్డ్ తెలుగు ఐటీ కౌన్సిల్ మలేసియా విభాగం ప్రెసిడెంట్ మారుతీ, ఇతర ప్రతినిధులు మహేశ్ నటరాజ్, వాకిటి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు రాకుండా భారాస కుట్రలు: రాష్ట్రంలో పరిశ్రమలు రాకుండా భారాస కుట్రలు చేస్తోందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆరోపించారు. యువతకు ఉపాధి దొరకకుండా చేయాలన్నదే ఆ పార్టీ దుర్మార్గపు ఆలోచనగా కనిపిస్తోందని ధ్వజమెత్తారు. ఏడాదిన్నర కాలంలో రాష్ట్రంలోకి రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, ప్రైవేట్ సెక్టారులో లక్షన్నర ఉద్యోగాలు కల్పించామన్నారు. ఈ పెట్టుబడులన్నీ కార్యరూపం దాలిస్తే తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదని గులాబీ పార్టీ కలవర పడుతోందని విమర్శించారు.

## కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు



-మొదటిపేజీ తరువాయి

సీనియార్టీ, అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ఎవరికి, ఏ శాఖ కట్టబెట్టాలన్న దానిపై ఓ నిర్ణయానికి వచ్చింది. శాఖల కేటాయింపుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో పార్టీ అధిష్టానం పెద్దలతో వరుసగా భేటీ అయ్యారు. శాఖల కేటాయింపు అంశంపై చర్చించేందుకు సోమవారం ఢిల్లీ వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరాభవన్‌లో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, పార్టీ సంస్థాగత వ్యవహారాల కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. సుమారు గంటన్నర పాటు శాఖల కేటాయింపుపై చర్చించారు. అనంతరం నిర్ణయం తీసుకున్నారు.

# కుర్చీ కోసం యూనస్ పాట్లు


ధాకా

బంగ్లాదేశ్‌లో రాజకీయాలు రోజురోజుకు మరింత సంక్లిష్టంగా మారుతున్నాయి. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వం అనేక సంక్షోభాలను ఎదుర్కొంటోంది. షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత, రాజకీయ పార్టీలు, పౌర సమాజం, సైన్యం ఏకాభిప్రాయంతో ఏర్పడిన ఈ తాత్కాలిక ప్రభుత్వానికి యూనస్ ప్రధాన సలహాదారుగా బాధ్యతలు చేపట్టి పది నెలలు పూర్తయ్యాయి. గతంలోని ఆపద్ధర్మ ప్రభుత్వాల మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా కొద్ది కాలమే ఉంటుందని, సమర్థవంతమైన పాలన అందించి, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహిస్తుందని అందరూ భావించారు. అయితే, యూనస్ సర్కారు ఈ రెండు లక్ష్యాలను సాధించడంలో విఫలమైందన్న విమర్శలున్నాయి. పైగా, వివిధ సంస్కరణల కమిషన్లను ఏర్పాటు చేసి, విస్తృతమైన రాజ్య సంస్కరణలకు పూనుకున్నట్లు కనిపిస్తోంది. యూనస్ తీసుకుంటున్న విధానాలు, నిర్ణయాలు దేశంలో నెలకొన్న గందరగోళ పరిస్థితులను మరింత తీవ్రతరం చేస్తున్నాయని పరిశీలకులు అంటున్నారు. గత ఏడాది ఆగస్టు 5 నుంచి దేశాన్ని చుట్టుముట్టిన సంక్షోభాల నడుమ, యూనస్ ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నడుస్తున్నట్లు కనిపిస్తోందని, ఇంత వ్యతిరేకత ఉన్నప్పటికీ ఆయన ఎందుకు పదవిని అంటిపెట్టుకుని ఉన్నారనే ప్రశ్న తలెత్తుతోంది. సైబర్ పరిరక్షణ ఆర్డినెన్స్, అంతర్జాతీయ నేరాల (ట్రిబ్యునల్స్) చట్ట సవరణ, ఉగ్రవాద వ్యతిరేక చట్ట సవరణ, ఎన్‌ఫోర్స్‌డ్ లా ఆర్డినెన్స్ వంటి రాజ్యాంగ విరుద్ధమైన సవరణలను ఆర్డినెన్స్‌ల ద్వారా తీసుకురావడం ఈ వాదనలకు బలం చేకూరుస్తోంది. ఎలాంటి ప్రజా సంప్రదింపులు లేకుండా ఏకపక్షంగా వీటిని ఆమోదించడంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా, ఈ చట్టపరమైన చర్యలు అవామీ లీగ్‌ను అణచివేయాలనే యూనస్ రాజకీయ కక్ష సాధింపు చర్యలుగా ప్రతిబింబిస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వం హయాంలో తీవ్రంగా దెబ్బతిన్న పత్రికా స్వేచ్ఛను పునరుద్ధరిస్తారని భావించినప్పటికీ, యూనస్ ప్రభుత్వం తెచ్చిన కొత్త సైబర్ పరిరక్షణ ఆర్డినెన్స్ కూడా అదే బాటలో నడుస్తోందని హక్కుల సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. జర్నలిస్టుల అక్రిడిటేషన్‌ను రద్దు చేయడంపై విమర్శలు వెల్లువెత్తాయి. రైట్స్ అండ్ రిస్క్ అనాలిసిస్ గ్రూప్ (ఆర్ఆర్ఏజీ) నివేదిక ప్రకారం, గత ఎనిమిది నెలల్లో సుమారు 640 మంది జర్నలిస్టులు లక్ష్యంగా మారారు. కేవలం మే నెలలోనే 91 మంది వేధింపులకు గురయ్యారని లేదా దాడులకు గురయ్యారని ఆ నివేదిక తెలిపింది. జూలై తిరుగుబాటు, మాజీ ప్రభుత్వంతో సంబంధాలున్నాయనే ఆరోపణలతో జర్నలిస్టులపై ఉగ్రవాదం, ఇతర క్రిమినల్ కేసులు నమోదు చేయడం పత్రికా స్వేచ్ఛను అణచివేసే ప్రయత్నమేనని విమర్శకులు అంటున్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ ఆర్టికల్ 19 కూడా బంగ్లాదేశ్‌ను భావ ప్రకటనా స్వేచ్ఛ విషయంలో 'సంక్షోభ' దేశంగా వర్గీకరించింది. మే 11న ఆమోదించిన ఉగ్రవాద వ్యతిరేక చట్ట సవరణ, వ్యక్తులు, 'సంస్థల' ఉగ్రవాద సంబంధిత కార్యకలాపాలను నిషేధించే నిబంధనను చేర్చింది. కొన్ని రాజకీయ పార్టీల ఒత్తిడితో అవామీ లీగ్ 'కార్యకలాపాలను' నిషేధించేందుకు ప్రభుత్వం సిద్ధమైన నేపథ్యంలో, ఈ ఆర్డినెన్స్ రాజకీయ కార్యకలాపాలను అణిచివేసేందుకు ప్రభుత్వానికి అపరిమిత అధికారాలను కట్టబెడుతుందని ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఆర్డినెన్స్ వచ్చిన మరుసటి రోజే అవామీ లీగ్‌ను అధికారికంగా రద్దు చేశారు. ఇది కూడా ప్రజా సంప్రదింపులు లేకుండా తీసుకున్న ఏకపక్ష చర్య. ఈ నిర్ణయం అంతర్జాతీయంగా తీవ్ర విమర్శలకు దారితీయడమే కాకుండా, దేశీయంగా రాజకీయ విభజనలను మరింత తీవ్రతరం చేసింది. మయన్మార్‌లోని రఖైన్ ప్రాంతానికి మానవతా కారిడార్ ఏర్పాటు చేయాలన్న యూనస్ ప్రతిపాదన ఏప్రిల్‌లో తీవ్ర దుమారం రేపింది. హసీనా ప్రభుత్వం పతనమైన తర్వాత బహుశా అన్ని రాజకీయ పార్టీలు %–% పాతవి, కొత్తవి %–% ఏకతాటిపైకి వచ్చి దీనిని తీవ్రంగా వ్యతిరేకించడం ఇదే మొదటిసారి. ఈ కారిడార్ బంగ్లాదేశ్ ప్రాదేశిక సమగ్రతకు భౌగోళిక రాజకీయపరమైన ముప్పు కలిగిస్తుందని కొందరు ఆందోళన వ్యక్తం చేయగా, మరికొందరు ఎలాంటి అధికారం లేకుండా, రాజకీయ పార్టీలను సంప్రదించకుండా ఏకపక్షంగా ఇలాంటి ప్రతిపాదన చేయడంపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ ప్రతిపాదన వెనుక విదేశీ శక్తుల ప్రయోజనాలకు యూనస్ పెద్దపీట వేస్తున్నారనే అనుమానాలు కూడా తలెత్తాయి. రాజకీయ పార్టీలే కాకుండా, బంగ్లాదేశ్ సైన్యం కూడా అసంతృప్తి వ్యక్తం చేయడం, మధ్యంతర ప్రభుత్వంతో విభేదాలు పెరుగుతున్నాయని సూచించింది. ఆర్మీ చీఫ్ అలాంటి "రక్తపు కారిడార్" ఆలోచనను తీవ్రంగా వ్యతిరేకించి, డిసెంబర్ నాటికి ఎన్నికలు నిర్వహించాలని యూనస్‌ను ఆదేశించడంతో, ప్రభుత్వం చివరికి ఆ ప్రతిపాదనను ఉపసంహరించుకుంది. యూనస్ ప్రభుత్వంపై ప్రధాన విమర్శ ఎన్నికల నిర్వహణ విషయంలోనే వస్తోంది. జాతీయ ఎన్నికలను ఉద్దేశపూర్వకంగా వాయిదా వేయడం రాజకీయ పార్టీల మధ్య విభేదాలను పెంచడమే కాకుండా, దేశ నిర్మాణ ప్రక్రియలో అర్థవంతమైన పురోగతికి ఆటంకం కలిగిస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మొదట డిసెంబర్ 2025 నాటికి జాతీయ ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించినప్పటికీ, ఆ తర్వాత గడువును జూన్ 2026కు పొడిగించడం యూనస్ ఉద్దేశపూర్వకంగా అధికారంలో కొనసాగేందుకే ప్రయత్నిస్తున్నారనే అనుమానాలకు, భయాలకు దారితీసింది. రాజకీయ పార్టీలు పదేపదే కోరుతున్నప్పటికీ, స్పష్టమైన ఎన్నికల ప్రణాళిక లేకపోవడం, వచ్చే శీతాకాలం వరకు ఎన్నికలను మరింత ఆలస్యం చేయవచ్చనే ఆందోళనలను తీవ్రతరం చేసింది. మధ్యంతర ప్రభుత్వ రాజకీయ నిష్పాక్షికతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. యూనస్ కొత్తగా ఏర్పడిన నేషనల్ సిటిజన్స్ పార్టీ (ఎన్‌సిపి)కి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో ఎన్‌సిపికి వ్యూహాత్మక ప్రయోజనం చేకూర్చేందుకే ఎన్నికల వాయిదా వ్యూహమని పలువురు అనుమానిస్తున్నారు. అయితే, సైద్ధాంతిక విభేదాలున్నప్పటికీ, త్వరగా ఎన్నికలు నిర్వహించాలనే విషయంలో రాజకీయ పార్టీల మధ్య విస్తృత ఏకాభిప్రాయం రావడం రాజకీయ పరిణామాలలో ఒక ముఖ్యమైన మార్పును సూచిస్తోంది. మహమ్మద్ యూనస్‌కు సమయం మించిపోతున్నట్లు కనిపిస్తోంది. గత ఏడాది ఆగస్టులో యూనస్‌ను మధ్యంతర ప్రభుత్వానికి నాయకత్వం వహించమని ఆహ్వానించిన నాటి రాజకీయ వాతావరణానికి, ప్రస్తుత పరిస్థితులకు చాలా తేడా ఉంది. బంగ్లాదేశ్ ప్రజలు ఇప్పుడు ఎన్నికలు కోరుకుంటున్నారు, తమ ప్రజాస్వామ్య హక్కులను వినియోగించుకుని, సజావుగా రాజకీయ పరివర్తన జరగాలని ఆశిస్తున్నారు. ప్రధాన సలహాదారు పదవికి బాగా అలవాటుపడి, ఇప్పుడు పదవిలో కొనసాగేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు.

# 'గాలి' జైలు శిక్ష రద్దు

హైదరాబాద్

ఓబుళాపురం మైనింగ్ కంపెనీ (ఓఎంసీ) కేసులో దోషిగా తేలిన కర్ణాటక మాజీ మంత్రి, బీజేపీ ఎమ్మెల్యే గాలి జనార్ధన్‌రెడ్డికి సీబీఐ కోర్టు విధించిన జైలుశిక్షను రాష్ట్ర హైకోర్టు సస్పెండ్ చేసింది. ఈ మేరకు మధ్యంతర ఆదేశాలు ఇచ్చింది. గాలితోపాటు ముగ్గురు నిందితులకు బెయిల్ మంజూరు చేసింది. హైకోర్టు ఇచ్చిన ఈ మధ్యంతర తీర్పుతో కర్ణాటక శాసనసభ సభ్యుడిగా గాలి జనార్ధన్‌రెడ్డి సభ్యత్వం పునరుద్ధరణ జరగనుంది. ఓఎంసీ కేసులో బెయిల్ ఇవ్వడంతోపాటు జైలుశిక్షను రద్దు చేయాలంటూ గాలి జనార్ధన్‌రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, వీడీ రాజగోపాల్, మెఫూజ్ అలీఖాన్, ఓఎంసీ కంపెనీ వేర్వేరు క్రిమినల్ అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ కే లక్ష్మణ్ ధర్మాసనం విచారణ చేపట్టి బుధవారం తీర్పు వెలువరించింది. నిందితులందరికీ బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, అలీఖాన్ రూ.పది లక్షల చొప్పున వ్యక్తిగత బాండ్, సీబీఐ కోర్టు నిర్దేశించిన మొత్తానికి ఇద్దరి పూచీకత్తులు సమర్పించాలని పేర్కొంది. రాజగోపాల్ రూ.ఒక లక్ష వ్యక్తిగత బాండ్, రెండు పూచీకత్తులు సమర్పించాలని తెలిపింది.



నిందితులెవరూ హైకోర్టు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లరాదని షరతులు విధించింది. ఇక ఈ కేసులో ప్రధాన పిటిషన్లు ఆగస్టులో విచారణకు రానున్నాయి. హైకోర్టు తీర్పు కాపీ అందిన తర్వాత కర్ణాటక అసెంబ్లీ కార్యదర్శి

**కౌంటర్ ఎందుకు వేయలేదు?**

ఇదే కేసులో నిందితురాలిగా ఉన్న ఏపీకి చెందిన ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి దాఖలు చేసిన క్రిమినల్ రివిజన్ (డిశ్చార్జి) పిటిషన్‌లో కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిప్పి పంపి నెలరోజుల వుతున్నా.. ఎందుకు ఆలస్యమైందని సీబీఐని ప్రశ్నించింది. ఈ పిటిషన్‌ను మూడునెలల్లో పరిష్కరించాలని పేర్కొంటూ సుప్రీంకోర్టు స్పష్టమైన గడువు నిర్దేశించినా కౌంటర్ దాఖలు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. సీబీఐ తెలంగాణ చీఫ్‌ను వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశిస్తామని వ్యాఖ్యానించింది. 'సీబీఐ వాదన వినలేదు' అనే కారణంతోనే శ్రీలక్ష్మికి అనుకూలంగా హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టేసిందని ధర్మాసనం గుర్తుచేసింది. సీబీఐ పూర్తిస్థాయిలో కౌంటర్ దాఖలు చేయాలని తెలిపింది. తదుపరి విచారణను ఈ నెల 19కి వాయిదా వేసింది.

# పాకిస్థాన్‌ను లాడెన్ సేఫ్ అని ఎందుకు అనుకున్నాడు

**ఇంటర్నెట్‌డెస్క్:** పాకిస్థాన్‌ను ఒసామా బిన్ లాడెన్ వంటి వారు సురక్షితమైన దేశంగా ఎందుకు భావించారని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ప్రశ్నించారు. ఐరోపాలోని బ్రస్సెల్స్‌లో ఆయన యూరాక్టివ్ అనే వెబ్‌సైట్‌కు ఇంటర్వ్యూ ఇస్తూ.. పశ్చిమ దేశాల మీడియా తీరును తప్పుపట్టారు. ఆపరేషన్ సిందూర్‌ను భారత్–పాక్ సమస్యగా చూపించే యత్నం చేసిందన్నారు. పలు అంశాలను ఆయన చర్చించారు.

**ఉగ్రవాదం విషయంలో..**

"మీకు కొన్ని విషయాలు మళ్లీ గుర్తుకు తెస్తున్నాను. ఒసామా బిన్ లాడెన్ అనే ఓ మనిషి ఉండేవాడు. అతడు ఏళ్ల తరబడి పాకిస్థాన్‌లోని సైనిక నగరంలో ఎలా ఉండగలిగాడు. ప్రపంచం ఓ విషయాన్ని అర్థం చేసుకోవాలని నేను కోరుకుంటున్నాను. అది కేవలం భారత్–పాక్ సమస్యే కాదు. ఉగ్రవాదం గురించే అదంతా. అదే టెర్రరిజం మిమ్మల్ని వెంటాడుతూ వస్తుంది"

**రష్యాపై ఆంక్షల విషయంలో..**

"మేము విభేదాలను యుద్ధాలు పరిష్కరిస్తాయని విశ్వసించము. రణరంగం నుంచి పరిష్కారం లభిస్తుందని భావించం. అలాగని ఏం చేయాలో చెప్పడం కూడా మా పనికాదు. కానీ, పరిష్కారంలో భాగం అవుతాము. ప్రతి దేశం తటస్థంగా తమ



అనుభవాలు, చరిత్ర, ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాలి. భారత్ ఏర్పడిన సమయంలోనే పాక్ ఆక్రమణదారులను పంపడంతో సరిహద్దుల్లో ఉద్రిక్తతలు మొదలయ్యాయి. దానికి పూర్తిగా మద్దతు ఇచ్చినవి పశ్చిమ దేశాలే. వాటిల్లో ఇప్పుడు చాలా దేశాలు అంతర్జాతీయ సూత్రాల గురించి గొప్పగా చర్చిద్దామంటున్నాయి. నేను ఒక్కటే చెప్పదలుచుకొన్నా.. మీ గతాన్ని గుర్తుకు తెచ్చుకోండి అని అడగడానికి సరైన కారణం ఉందనుకొంటున్నా"

**పశ్చిమ దేశాల్లో మారుతున్న భౌగోళిక రాజకీయాలపై..**

"స్వప్రయోజనాలపై ఐరోపా సొంత సామర్థ్యం, ప్రపంచ వ్యాప్త సంబంధాలు ఆధారంగా మరిన్ని నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఒకప్పుడు మాటలకే పరిమితమైన వ్యహాత్మక భాగస్వామ్యం వంటివి ఇప్పుడు ఐరోపాలో ఆచరణలోకి వచ్చినట్లు విన్నాను. బహుళ పక్ష ప్రపంచంలో మా సంబంధాలను బలోపేతం చేసుకోవడానికే ఇక్కడికి వచ్చాను"

**ట్రంప్, అమెరికాతో సంబంధాలపై**

"మా దేశ ప్రయోజనాలను కాపాడే ప్రతి సంబంధాన్ని మేము ముందుకు తీసుకెళతాము. ఇక అమెరికా అత్యంత ముఖ్యమైన దేశం. అదేదో 'ఎక్స్' అనే వ్యక్తి వలనో లేదా 'వై' అనే ప్రెసిడెంట్ వలనో కాదు"

**చైనా కంటే మెరుగైన భాగస్వాములం..**

"పంపిణీ వ్యవస్థల్లో రిస్క్‌ను తగ్గించుకోవడానికి భారత్‌ను ఎంచుకొన్న చాలా ఐరోపా కంపెనీల ప్రతినిధులను కలిశాను. చాలా కంపెనీలు తమ డేటా ఎక్కడ ఉంటోందన్నదానిపై అప్రమత్తంగా ఉంటున్నాయి. దానికి కేవలం సామర్థం ఉన్న చోటే కాకుండా.. నమ్మకంగా, సురక్షితంగా ఉండే చోటే పెడుతున్నాయి. మీరు సౌకర్యవంతంగా ఉండలేని వ్యక్తుల చేతిలో డేటాను ఉంచాలనుకుంటారా..?" అని కోరారు.

## న్యాయ క్రియాశీలత... న్యాయ ఉగ్రవాదంగా మారకూడదు"

భారతదేశంలో న్యాయవ్యవస్థ క్రియాశీలత ముఖ్యమైనదే అయినప్పటికీ, న్యాయస్థానాలు తమ పరిధిని అతిక్రమించి, తాము ప్రవేశించకూడని రంగాల్లోకి అడుగుపెట్టకుండా జాగ్రత్త వహించాలని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్ స్పష్టం చేశారు. "న్యాయ క్రియాశీలత అనేది కొనసాగుతుంది. అదే సమయంలో, అది న్యాయ ఉగ్రవాదంగా మారకూడదు. కొన్నిసార్లు, పరిమితులు దాటి, సాధారణంగా న్యాయవ్యవస్థ ప్రవేశించకూడని రంగంలోకి ప్రవేశించడానికి ప్రయత్నాలు జరుగుతాయి," అని ఆయన ఆక్స్‌ఫర్డ్ యూనియన్‌లో అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు బుధవారం ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. పౌరుల ప్రాథమిక హక్కులను పరిరక్షించడంలో శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలు విఫలమైనప్పుడు న్యాయవ్యవస్థ తప్పకుండా జోక్యం చేసుకుంటుందని జస్టిస్ గవాయ్ తెలిపారు. అయితే, న్యాయ సమీక్షాధికారాన్ని చాలా పరిమితంగా, అత్యంత అరుదైన సందర్భాల్లో మాత్రమే ఉపయోగించాలని ఆయన సూచించారు. "ఏదైనా చట్టం రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విరుద్ధంగా ఉన్నా, లేదా రాజ్యాంగంలోని ఏదైనా ప్రాథమిక హక్కులకు ప్రత్యక్షంగా వ్యతిరేకంగా ఉన్నా, లేదా చట్టం పూర్తిగా ఏకపక్షంగా, వివక్షాపూరితంగా ఉన్నా... అటువంటి చాలా అసాధారణమైన కేసులలో, పరిమిత ప్రాంతంలో ఈ (న్యాయ సమీక్ష) అధికారాన్ని వినియోగించాలి. కోర్టులు గతంలో అలా చేశాయి కూడా," అని ఆయన వివరించారు. భారత రాజ్యాంగం యొక్క పరివర్తనా శక్తిని ప్రస్తావిస్తూ, చారిత్రకంగా 'అంటరానివారు'గా పిలవబడిన షెడ్యూల్డ్ కులాలకు చెందిన వ్యక్తి, దేశ అత్యున్నత న్యాయస్థాన పదవిని అలంకరించి నేడు ఆక్స్‌ఫర్డ్ యూనియన్‌లో ప్రసంగించేలా భారత రాజ్యాంగం చేసిందని సీజేఐ గవాయ్ తనను ఉదాహరణగా పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని "సిరాతో లిఖించిన నిశ్శబ్ద విప్లవం"గా అభివర్ణించిన ఆయన, చారిత్రకంగా అణచివేతకు గురైన వర్గాలను చురుకుగా ఉన్నతీకరించే పరివర్తనా శక్తి దానికి ఉందని తెలిపారు. "ఎవరి గొంతుకైతే వినిపించకూడదని భావించారో, అటువంటి వారి గుండెచప్పుడును భారత రాజ్యాంగం తనలో ఇముడ్చుకుంది. సమానత్వం కేవలం వాగ్దానం చేయబడటమే కాకుండా, సాధించబడే దేశం యొక్క దార్శనికతను ఇది కలిగి ఉంది. ఇది హక్కులను రక్షించడమే కాకుండా, చురుకుగా ఉన్నతీకరించడానికి, ధృవీకరించడానికి, సరిదిద్దడానికి రాజ్యాన్ని నిర్బంధిస్తుంది," అని జస్టిస్ గవాయ్ అన్నారు. ఆక్స్‌ఫర్డ్ యూనియన్‌లో సీజేఐ ప్రసంగం 'ప్రాతినిధ్యం నుంచి సాకారం వైపు: రాజ్యాంగ హామీని నిలబెట్టడం' అనే అంశంపై సాగింది.

## కాంగ్రెస్ పార్టీని చీల్చేందుకు మోదీ ప్రభుత్వం కుట్ర

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీని విడగొట్టేందుకు మోదీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని, ఇందుకోసం అన్ని రకాలుగా ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ప్రధాని మోదీ పదకొండేళ్ల పాలనలో దేశ యువతను తప్పుదోవ పట్టించారని, అనేక తప్పులు చేశారని దుయ్యబట్టారు. వాల్మీకి కార్పొరేషన్ కుంభకోణం ఆరోపణలకు సంబంధించి ముగ్గురు కాంగ్రెస్ ఎంపీల ఇళ్లపై ఈడీ దాడులు చేయడంపై ఆయన కర్ణాటకలోని కల్బురిగి జిల్లాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తీవ్రంగా స్పందించారు. "కాంగ్రెస్ పార్టీని బలహీనపరిచేందుకే మోదీ ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోంది. మా ఎంపీలపై ఆరోపణలు మోపి, దాడులు చేయిస్తున్నారు. అయితే, కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి చీలిక రాదు, మేమంతా ఐక్యంగా ఉన్నాం" అని ఖర్గే స్పష్టం చేశారు.

**11 ఏళ్ల పాలనలో 33 తప్పులు**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనపై ఖర్గే తీవ్ర విమర్శలు గుప్పించారు. "మోదీ పదకొండేళ్ల పాలనలో ఎన్నో తప్పులు జరిగాయి. లెక్కలేనన్ని అబద్ధాలు చెప్పి దేశ యువతను మోసం చేశారు. ఈ సుదీర్ఘ కాలంలో ఆయన ప్రభుత్వం ఏకంగా 33 తప్పులు చేసింది. నా రాజకీయ జీవితంలో ఇలా అబద్ధాలు చెప్పి, యువతను, పేదలను మోసగించి ఓట్లు దండుకునే ప్రధానమంత్రిని ఎప్పుడూ చూడలేదు. ఇప్పుడు మోదీ రూపంలో చూస్తున్నాను. ఆయనకు ప్రజల బాగోగుల గురించి ఏమాత్రం పట్టదు" అని ఖర్గే ఆరోపించారు.

**ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని ప్రధాని**

లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ పదవిని ఇప్పటికీ ఖాళీగా ఉంచడాన్ని కూడా ఖర్గే తప్పుబట్టారు. "గతంలో యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ పదవిని ప్రతిపక్షాలకు కేటాయించాలని మేమే ప్రతిపాదన చేశాం. కానీ, మోదీ సర్కార్ మాత్రం ఆ సంప్రదాయాన్ని గాలికొదిలేసింది. ప్రతిపక్షానికి చిన్న పదవి కూడా ఇచ్చేందుకు వెనుకాడుతోంది. ఈ విషయంపై ప్రధాని మోదీకి ఎన్నోసార్లు లేఖలు రాశాను. అయినా ఆయన ఏమాత్రం పట్టించుకోలేదు. దీన్నిబట్టి చూస్తే, ఆయనకు ప్రజాస్వామ్య విలువలపై ఏమాత్రం విశ్వాసం లేదని స్పష్టంగా అర్థమవుతోంది" అని మల్లికార్జున ఖర్గే విమర్శించారు.

## దాటవేత ధోరణిలో సమాధానం

హైదరాబాద్


ఎస్ఐబీ మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావును సిట్ అధికారులు మరోసారి ప్రశ్నించారు. ఈయన్ను సోమవారం ఉదయం 11.30 గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు ప్రశ్నించిన విషయం తెలిసిందే. బుధవారం ఎనిమిదిన్నర గంటలపాటు విచారించారు. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ రెండో అంతస్తులో ఉన్న సిట్ కార్యాలయంలో వెస్ట్‌జోన్ డీసీపీ ఎస్ఎం విజయ్‌కుమార్, సిట్ ఇన్‌చార్జ్‌గా ఉన్న ఏసీపీ పి.వెంకటగిరి నేతృత్వంలోని బృందం ప్రభాకర్‌రావును ప్రశ్నించింది. అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయి, ప్రస్తుతం బెయిల్‌పై ఉన్న ఎస్ఐబీ మాజీ డీఎస్పీ డి.ప్రణీత్‌రావును సిట్ అధికారులు విచారణకు పిలిచారు. ఇద్దరినీ కలిపి కొన్ని ప్రశ్నలు అడిగినట్టు తెలిసింది. అమెరికా నుంచి వచ్చిన తర్వాత సోమవారం తొలిసారిగా విచారణకు హాజరైన ప్రభాకర్‌రావు ఫోన్ ట్యాపింగ్‌తో తనకు ఏం సంబంధం అని, దానికి అనుమతి ఇవ్వడానికి సాధికారిక కమిటీ ఉంటుందని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేశారు. అయితే అప్పట్లో ఆయా ఫోన్లు ట్యాప్ చేయడానికి సహకరించాల్సిందిగా టెలికం సర్వీస్ ప్రొవైడర్లకు ఎస్ఐబీ నుంచి వెళ్లిన లేఖల్ని సిట్ బుధవారం తీసుకొచ్చింది.వీటిపై డిజిగ్నేటెడ్ అధికారిగా ప్రభాకర్‌రావు పేరు, ఆయన సంతకం ఉండటాన్ని సిట్ ప్రస్తావించింది. ట్యాపింగ్‌తో సంబంధం లేనప్పుడు ఆయా లేఖలపై ఎందుకు సంతకం చేశారంటూ ప్రశ్నించింది. జర్నలిస్టులు, వ్యాపారులతోపాటు నేతలు, వారి కుటుంబీకుల ఫోన్లు ఎందుకు ట్యాప్ చేశారని, వారి నంబర్లను ట్యాప్ చేస్తున్నారని తెలిసినప్పుడు లేఖలపై సంతకాలు ఎందుకు చేశారని అధికారులు ప్రశ్నించారు. కొందరు జడ్జిలకు సంబంధించిన కాల్ డిటేల్స్ సేకరించడం వెనుక ఉన్న కారణాలపై ఆరా తీశారు. అయితే పోలీసులు అడిగిన ప్రశ్న లకు ప్రభాకర్‌రావు దాటవేత ధోరణిలో సమాధానం ఇచ్చారు. ప్రణీత్‌రావుతో కలిపి ప్రభాకర్‌రావును విచారించిన సిట్ గతంలో సేకరించిన ఆధారాలు, తదితరాలను వీరి ముందు ఉంచారు.

**హార్డ్‌డిస్క్ శకలాల్ని మూసీలో ఎందుకు వేశారు**

ఇద్దరినీ వేర్వేరుగా కొన్ని ప్రశ్నలు అడిగిన పోలీసులు... కలిపి అవే అడిగి, వారు చెప్పిన సమాధానాలతో సరిచూశారు. మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ల కోసమే ఎస్ఐబీలో స్పెషల్ ఆపరేషన్ టీమ్ (ఎస్ఓటీ) ఏర్పాటు చేశానని చెప్పిన ప్రభాకర్‌రావు సమర్థత ఆధారంగానే ఆ బాధ్యతలు ప్రణీత్‌కు అప్పగించినట్టు పేర్కొన్నారు. దీనిపై స్పందించిన సిట్ అధికారులు అలాంటప్పుడు ఎస్ఓటీ కోసం ప్రత్యేకంగా కంప్యూటర్లు, సర్వర్లు ఎందుకు ఏర్పాటు చేయాల్సి వచ్చిందని ప్రశ్నించారు. మావోయిస్టుల కోసం తాము చేసే కొన్ని అత్యంత రహస్య ఆపరేషన్ల కోసమే అలా ఏర్పాటు చేసినట్టు ప్రభాకర్‌రావు సమాధానం ఇచ్చారు. కొన్ని ఆపరేషన్లకు సంబంధించిన సమాచారం బయటకు పొక్కితే జాతీయ భద్రతతోపాటు కొందరు అధికారులకు ముప్పు అని, ఆ కారణంగానే ఆయా ఆపరేషన్ల సమాచారం ఉన్న హార్డ్‌డిస్క్‌లు పని పూర్తయిన తర్వాత ధ్వంసం చేస్తుంటామని ప్రభాకర్‌రావు సిట్ అధికారులకు తెలిపారు.

# విశ్వమానవుడు సి.నా.రె

సి.నా.రె అనే మూడక్షారాలు తెలుగు, ఉర్దూ, సంస్కృతం మూడు భాషల సంగమం. సాహిత్య లోకం, సినీ లోకం, అధ్యాపక లోకం అనే మూడు లోకాల మిశ్రమం. డా. సి. నారాయణరెడ్డి అవిభక్త కరీంనగర్ జిల్లా, వేములవాడ మండలం, హనుమాజిపేట గ్రామంలో కర్షక కుటుంబంలో (గురుపూర్ణిమ)నాడు 29.7.1931 నాడు జన్మించారు. తల్లి బుచ్చమ్మ, తండ్రి మల్లారెడ్డి. నారాయణరెడ్డి ఇంటిపేరు సింగిరెడ్డి. దేవుని మొక్కు వల్ల కొడుకు పుట్టాడని, సత్య నారాయణరెడ్డి అని పేరు పెట్టుకున్నారు. అయితే సిరిసిల్ల మాధ్యమిక పాఠశాలలో కొడుకును చేర్పించే సమయాన 'సి.నారాయణరెడ్డి' – అని నమోదు చేయించడం చేత, అదే పేరు స్థిరపడింది. హనుమాజి పేటలో ఆనాడు ప్రభుత్వ పాఠశాల లేనందువల్ల, వ్యక్తిగతంగా ఒక ఉపాధ్యాయుడు నడిపిన వీధి బడిలో ఆయన చదువుకు శ్రీకారం చుట్టి, ప్రాథమిక పాఠశాల విద్యను పూర్తి చేశారు. తరువాత సిరిసిల్లలో ఉర్దూ మాధ్యమంలో తెలుగును ఒక ఐచ్ఛిక విషయంగా గ్రహించి, మాధ్యమిక స్థాయి విద్యను అభ్యసించారు. 1948లో కరీంనగర్ లోని ప్రభుత్వోన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేశారు. సినారెలో సహజంగా సృజనాత్మకశక్తి, లయాత్మకత, చిన్ననాటి నుండే ఉన్నాయి. చిన్నప్పటినుండి మట్టిలో పుట్టిన జానపదగీతాలను ఆలపించే వారు. హరికథలు, బుర్రకథలంటే చెవి కోసుకునే వారు. హరికథా కథనాన్ని ఆశువుగా, సంగీతాత్మకంగా అనుకరించే వారు. వేములవాడ వాస్తవ్యులు చౌటి నరసయ్య హరికథా గానం ఆయనకు ఛందస్సు పట్ల మక్కువ, అభిరుచి కలగడానికి ప్రేరకమైంది. ఆరేడు తరగతుల నుండే కవితలు వ్రాయడం మొదలు పెట్టారు. ఛందస్సంటే తెలియని దశ అది. ఏడవ తరగతిలో సీస పద్యమని తెలియని దశలో "ఒకనాడు ఒక నక్క ఒక అడవిలో పొట్ట కోసర మెటో పోవుచుండె' అనే పంక్తితో ప్రారంభించి పద్యం వ్రాస్తే – అది సీసపద్యమని తెలిసి ఛందస్సుకు సంబంధించిన కొన్ని మెలకువలను తెలిపారు దూపాటి వేంకట రమణాచార్యులు. తొమ్మిదవ తరగతి చదువుతున్నప్పుడు వ్రాసిన–"మారుటెన్నడో విషంపు గుండెలీ జగాన మారుటెన్నడో" అనేది సినారె తొలి గేయం. పదవ తరగతిలో ఉన్నప్పుడు – "వెన్నవంటి మనసున్నవానికి, అన్నమేమొ కరువాయె ఉన్నవాని కింతన్న వీడుదా మన్న గుండె లేదాయె" వంటి పాటలు రాశారు. కరీంనగర్ విద్యార్థి మహాసభలో –విజయంబు సాధించినావా – విద్యార్థి, నీ వీర భావాలు నింగి వ్యాపించగాబీ నీ వైరి చిత్తాల నేల కంపించగా" వంటి గేయాలు రచించి పాడారు. ఉన్నత పాఠశాల విద్యాభ్యాస కాలంలోనే, నైజాం రాష్ట్రానికి స్వాతంత్ర్యం రావాలని జరిపిన విద్యార్థుల సత్యాగ్రహంలో పాల్గొన్నారు. హైదరాబాదు ఛాదర్ఘాట్ కళాశాలలో ఉర్దూ మాధ్యమంలో ఇంటర్ మీడియట్ (1948%–%49) ముగించారు. ఇంటర్ చదువుతున్న సమయంలో జువ్వాడి గౌతమరావు సంపాదకత్వంలో వెలువడే 'జనశక్తి' పత్రికలో ఆయన కవిత తొలిసారిగా ప్రచురితమైంది. ప్రహ్లాద చరిత్ర, సీతాపహరణం అనే పద్య నాటికలను వ్రాశారు. 'భలే శిష్యులు' వంటి సాంఘిక నాటికలను రచించారు, ప్రదర్శించి, నటులుగా తామూ పాత్రధారణ చేశారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఉర్దూ మాధ్యమం లోనే 'బి.ఏ.' (1952) చదివారు. బి.ఏ. ద్వితీయ సంవత్సరంలో ఉన్నప్పుడు,



ఉస్మానియా విశ్వ విద్యాలయం ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల సాహితీ సంచిక %–% 'శోభ'కు సంపాదకత్వం నిర్వహించారు. 1954లో ఎం.ఏ. పట్టా పొందారు. ఎం.ఏ. విద్యార్థిగా 'సినీ కవి' అనే నాటికను వ్రాసి, 'మకరంద మూర్తి' అనే పాత్రను ధరించి, దర్శకత్వం వహించి, ఉత్తమ బహుమతిని అందుకున్నారు. 'ఆచార్య కె. గోపాలకృష్ణారావు, ఆచార్య పల్లా దుర్గయ్య, ఆచార్య దివాకర్ల వేంకటావధాని తదితరులు ఆయన గురువులు. ఎం.ఏ. పూర్తి చేసి, 1954–55లో కొంతకాలం, సికింద్రాబాద్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పార్ట్ టైం లెక్చరరుగా పనిచేసి, అదే కాలేజీలో 1955లో ఆంధ్రోపన్యాసకులుగా ఉద్యోగం ఆరంభించారు. 1958–59లో నిజాం కళాశాలలో ఉపన్యాసకులుగా పనిచేస్తునే 1957 నుండి 1962వరకు, దేవులపల్లి కృష్ణశాస్త్రి సూచనను అనుసరించి, ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం పర్యవేక్షణలో – 'ఆధునికాంధ్ర కవిత్వము – సంప్రదాయములు, ప్రయోగములు' అనే విషయంపై పరిశోధన సాగించి, 1962లో పిహెచ్.డి. పట్టాను పొందారు. 1963లో ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు శాఖలో 'రీడర్' అయ్యారు. 1976లో ఆచార్యులై, 1981 వరకు బోధన సాగించారు. నారాయణరెడ్డి భార్య సుశీల కాగా, నలుగురు కూతుళ్ళకు – గంగ, యమున, సరస్వతి, కృష్ణవేణి అని పేర్లు పెట్టు కున్నారు. ఆయన 50వ జన్మ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అధికార భాషా సంఘాధ్యక్ష పదవిని అందించింది. ఆ జన్మదినోత్సవ సన్మాన సభలో నారాయణరెడ్డి –"ఎవరికి ఈ సన్మానం, ఎందుకు ఈ సన్మానం, చెట్టంతటి పేరొందిన చిగురుకు ఈ సన్మానం" అని ప్రారంభించి... "పేరేమో సింగిరెడ్డి నారాయణరెడ్డి కాని, కులం కీళ్ళు విరిచే నాకలానికీ సన్మానం" అంటూ ఒక గేయ కవిత చదవగాబీ సభంతా హర్ష ధ్వానాలతో మారుమ్రోగింది. అధికార భాషా సంఘం అధ్యక్షులుగా 4–9–1981 నుండి 7–8–1985 వరకు, సార్వత్రిక విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులుగా, తర్వాత దేశంలో ప్రథమ సార్వత్రిక విశ్వ విద్యాలయమైన ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులుగా నియమితులై, 8.8.1985 నుండి 20.6.1989 వరకు, విధులను నిర్వహించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ఉపాధ్యక్ష పదవిని 21.6.1989 నుండి 4.11.1992 వరకు నిర్వహించారు. విశ్వ విద్యాలయంలో ప్రథమ స్నాతకోత్సవం తెలుగులో నిర్వహింప బడిన సందర్భంలో, అప్పటి ఛాన్స్ లర్, ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పాల్గొనగా, ఉప రాష్ట్రపతి డా. శంకర్ దయాళ్ శర్మ ముఖ్య అతిథిగా విచ్చేశారు. 7.7.1991నాడు జరిగిన రెండవ స్నాతకోత్సవంలో, నాటి ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. 1990 మార్చి 10, 11, 12 తేదీలలో బెంగుళూరులో 'మూడవ అఖిల భారత తెలుగు మహాసభలు' నిర్వహింప బడ్డాయి. అంతేకాక, మారిషస్ లో 1990 డిసెంబర్ లో "మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు" నిర్వహించింది ఈ తెలుగు విశ్వవిద్యాలయమే. సినారె ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హోదాలో భాషా సాంస్కృతిక సలహాదారుగా, సాంస్కృతిక మండలి అధ్యక్షులుగా, ఆ తరువాత 1997 జులై నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక మండలి అధ్యక్షులుగా పని చేశారు. ఆ సమయం లోనే భారత రాష్ట్రపతి రాజ్యసభ సభ్యునిగా నామనిర్దేశం చేయగా, 27.8.1997 నుండి 26.8.2003 వరకు కొనసాగారు. దక్షిణ భారతం నుండి రాజ్యసభ సభ్యులుగా నియమింప బడిన ప్రథమకవి ఆయనే కావడం విశేషం. నవ్వని పువ్వు" (1953) మొదలుకొని, %–% 'అలలెత్తే అడుగులు' (2013), నింగికెగిరే చెట్లు (2014) వరకు 18 ప్రక్రియలలో సుమారు 90 గ్రంథాలు రచించారు. మాకందా'లను అందించడంలో, వచన కవిత్వంలో వైవిధ్యాన్ని ప్రదర్శించడంలో 'ప్ర'పంచ పదులను నిర్మించడంలో %–% తెలుగు గజళ్ళకు మానవీయ దృక్పథాన్ని అనుసంధించడంలో, ప్రతీకాత్మకంగా వచన కవితలో 'ఇతిహాస కావ్యాన్ని'%–%'విశ్వంభర'ను నిర్మించడం లో, 'మట్టీ – మనిషీ – ఆకాశం' వంటి వచన కవితా 'కావ్యేతి హాసాన్ని' సంవిధాన సంపన్నంగా సృజించడంలో, 'పాటలో ఏముంది నా మాటలో ఏముంది' వంటి స్వీయ చలన చిత్ర గీతికా వ్యాఖ్యా రచనలో, ఋతు వర్ణనలను జీవితానికి సమన్వయిస్తూ 'ఋతుచక్రం' వంటి కావ్య రచనలో, గేయ కావ్యాలకు పద్య కావ్య ప్రౌఢిని, ప్రామాణికతనూ సంతరించడంలో, శతశతాధిక నూతన పదబంధ కల్పనంలో మహాకవి సినారె ప్రయోగశీలం ప్రస్ఫుటమవుతుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపన్యాసకులుగా ఉంటూనే, 1962లో ఎన్టీ రామారావు ఆహ్వానంపై చలనచిత్ర రంగంలో ప్రవేశించారు. తొలి సినీ గీతం %–% "నన్ను దోచుకొందువటే". 'గులేబకావళి కథ' చిత్రంలోని పాటలన్నీ ఆయన వ్రాసినవే. ఆనాటి 'గులేబకావళి కథ' చిత్రం నుండి ఇటీవలి 'అరుంధతి', 'మేస్త్రీ' సినిమాల వరకు, మూడున్నర వేలకు పైగా సినిమా పాటలు రచించి, చలన చిత్ర జగత్తులో తమ ప్రత్యేక స్థానాన్ని భద్రపరచు కున్నారు. 'ఏకవీర', 'అక్బర్ సలీమ్ అనార్కలీ' అనే రెండు చిత్రాలకు సంభాషణలు కూడా రచించారు. తెలుగువారే కాక శంకర్ జైకిషన్, సి. రామచంద్ర, ఓ.పి. నయ్యర్, రవీంద్ర జైన్, ఉషా ఖన్నా, బప్పీ లహరి %–% వంటి ప్రముఖ హిందీ సంగీత దర్శకులు 50 మందికి పైగా కలిసి పనిచేశారు. ఘంటసాల గళం నుండి సినారె గీతాలధికంగా జాలు వారాయి. మూగజీవులు, శభాష్ పాపన్న, మొగుడా పెళ్ళామా, తూర్పు పడమర చిత్రాలలో కావ్య సంబంధమైన పాత్రలలో ఆయన కనిపించారు. నారాయణ రెడ్డి, హైదరాబాద్ లోని కేర్ ఆస్పత్రి లో చికిత్స పొందుతూ 2017, జూన్ 12 సోమవారం రోజున ఉదయం ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

# బాల్యాన్ని ఇటుక బట్టీల్లో కాల్చవద్దు !

అంతర్జాతీయ కార్మిక సంస్థ నిర్వచనం ప్రకారం, బాలల్ని ఉపాధులు లేదా ఉద్యోగాల ఉచ్చులో బంధించి వారి బాల్యాన్ని, శక్తియుక్తులను, గౌరవాన్ని, సంపూర్ణ ఎదుగుదలను, శారీరక మానసిక ఆరోగ్యాన్ని హరింపజేసే లేదా నలిపి వేసే ప్రయత్నాలను బాల కార్మిక వ్యవస్థ అని అంటాం. అంతర్జాతీయ, జాతీయ చట్టాలు, నియమనిబంధనలకు వ్యతిరేకంగా పిల్లలను (5 నుంచి 17 ఏండ్ల లోపు) కార్మికులుగా మార్చి వారి బంగారు భవితను బుగ్గిపాలు చేయడాన్ని బాల కార్మిక దురాచారం అని అర్థం చేసుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా నేటికీ 160 మిలియన్ల బాల కార్మికుల బతుకులు ఉపాధుల పేరుతో బుగ్గిపాలు అవుతున్నాయి. వీరిలో వయస్సు 5 – 11 ఏండ్ల లోపు ఉన్న బాలలు 48 శాతం, 12 – 14 ఏండ్ల వారు 28 శాతం, 15 – 17 ఏండ్ల లోపు పిల్లలు 24 శాతం ఉండడం గమనించారు. ఆఫ్రికాలో 20 శాతం బాలలు, ఏసియా పసిఫిక్‌లో 7 శాతం, అమెరికన్లు 11 శాతం, యూరోప్–సెంట్రల్ ఆసియాలో 4 శాతం, అరబ్ ప్రాంతాల్లో 3 శాతం బాల కార్మికులు నమోదు అవుతున్నారు. ప్రపంచ బాల కార్మికుల్లో దాదాపు 56 శాతం మధ్య ఆదాయ దేశాల్లోనే ఉండడం ఆశ్చర్యంగా ఉన్నది. బాల కార్మిక వ్యవస్థను రూపు మాపడంలో భారత్ కొంత ప్రగతిని సాధించినప్పటికీ మరింత దృష్టిని కేంద్రీకరించవలసిన అవసరం ఏర్పడుతున్నది. 2011 వివరాల ప్రకారం, 5 – 14 ఏండ్ల లోపు బాల కార్మికులు 43.53 లక్షల ఉన్నారని, 2001లో వీరి సంఖ్య 1.26 కోట్లు ఉండేదని గమనించాలి. పేదరికం, నిరక్షరాస్యత, సామాజిక–ఆర్థిక సమస్యలతో బాల కార్మిక వ్యవస్థ ప్రధానంగా ముడిపడి ఉంటుంది. భారత బాల కార్మికులు అధికంగా వ్యవసాయం, నిర్మాణ రంగం, ఇటుక బట్టీలు, బాణాసంచా తయారీ కేంద్రాలు, కార్పెట్ పరిశ్రమ, మైనింగ్, రెస్టారెంట్లు లాంటి రంగాల్లో మగ్గుతున్నారు. భారత రాజ్యాంగం ప్రకారం 14 ఏండ్ల లోపు పిల్లలను చట్టవ్యతిరేకంగా పనిలో పెట్టుకోవడం లేదా ప్రమాదకర పరిస్థితుల్లో బతుకులను గడపడం చట్టవ్యతిరేకమని తెలుపుతున్నది. బాల కార్మిక దురాచారాన్ని రూపుమాపడానికి 1986 బాల కార్మిక చట్టం, 2017 బాల కార్మిక చట్ట సవరణ, 1987లో బాల కార్మికుల జాతీయ పాలసీ లాంటివని తేవడం, అమలు పరచడం జరుగుతున్నది. ఐరాస–అంతర్జాతీయ కార్మిక సంస్థ(ఐఎల్ఓ)–యూనిసెఫ్‌ల చొరవతో ప్రతి ఏట 12 జూన్‌న "ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినం ( వరల్డ్ డే



అగెనిస్ట్ చైల్డ్ లేబర్)"ను పాటించడం ఆనవాయితీగా మారింది. ఈ వేదికగా బాల కార్మిక దురాచారాన్ని కట్టడి చేయడం, అవగాహన కల్పించడం, కఠినంగా చట్టాలు అమలు చేయడం, బాలలకు/కుటుంబాలకు సరైన సహాయాలు అందించడం లాంటివి జరుగుతున్నాయి. 2025 ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినం ఇతివృత్తంగా "ప్రగతి స్పష్టమే కాని ఇంకా చేయాల్సింది ఉంది : బాలకార్మిక దురాచార నిర్మూలన వేగం పెంచుదాం" అనబడే అంశాన్ని తీసుకున్నారు. బాలలు చదువుకోవడం, ఆడు కోవడం, సురక్షిత బాల్యం కొనసాగడానికి మాత్రమే అవకాశం కల్పించాలని కుటుంబ పెద్దలు తెలుసుకోవాలి. పిల్లల శ్రమను దోపిడీ చేయడం, చిన్నారి చేతులకు/దేహానికి/మనస్సుకు గాయాలు చేయడం, బాలల బంగారు భవిష్యత్తును ఆదిలోనే తుంచేయడం అమానవీయం, ఆక్షేపణీయం అని నినదించాలి. బాల కార్మిక దురాచార నిర్మూలనకు సవాళ్లుగా పేదరికం, నిరక్షరాస్యత, తల్లితండ్రుల నిరుద్యోగం, ఆర్థిక ఇబ్బందులు, విద్యకు దూరంగా ఉండడం, సామాజిక కట్టుబాట్లు, చట్టాల అమలులో నిర్లక్ష్యం, సామాజిక అంగీకారం, ప్రలోభ యాజమాన్యాలు, అవగాహన లోపం, పౌర సమాజ నిశ్శబ్దం లాంటివి అడ్డుగా నిలుస్తున్నాయి. బాల కార్మిక వ్యవస్థను రూపుమాపడానికి తీసుకోవలసా చర్యల్లో పేదరిక నిర్మూలన, తల్లితండ్రులకు ఉద్యోగ ఉపాధుల కల్పన, పాఠశాలల అందుబాటు, అక్షరాస్యత/అవగాహన పెంచడం, సామాజిక భద్రత కల్పించడం, ప్రభుత్వాలు/పౌర సమాజం/అంతర్జాతీయ సంస్థల సమైక్య కృషి, విద్యపై పెట్టుబడులు పెంచడం, నైపుణ్యాల వృద్ధి, వయోజనులకు ఉద్యోగ కల్పన లాంటివి నిత్యం కొనసాగాలి. బాలల ఆరోగ్య సంరక్షణ, పిల్లల గౌరవాన్ని కాపాడడం, విద్య అవకాశాలు కల్పన, ఆటపాటల కొనసాగింపుకు గట్టి కృషి జరగాలి. ప్రమాదకర పరిస్థితుల్లో పని చేస్తున్న బాలల మనసులకు పడుతున్న తూట్లు, విరుగుతున్న ఎముకలు, శ్వాస ఇబ్బందులు, శారీరక గాయాలు, విష రసాయనాల దుష్ప్రభావాలు, ఆందోళనలు, మానసిక ఒత్తిడి, భావోద్వేగ సమస్యలు, సామాజిక–శారీరక–మానసిక ఎదుగుదల సమస్యలు, చిన్నారుల శ్రమ దోపిడీ లాంటివి బాల్యాన్ని చిదిమేయడం నేటి డిజిటల్ యుగంలో సహితం జరగడం సోచనీయం. ఇప్పటికైనా బాల కార్మిక దురాచారాన్ని ప్రపంచం నుంచి పాతాళానికి తరిమేద్దాం, బాలలకు పూర్తి స్వేచ్ఛనిద్దాం.

# బాలల సంక్షేమమే సమాజ సంక్షేమం

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం, వివిధ దేశాలలో చట్టాలు ఎన్ని చేసినా అవి అమలుకు నోచుకోవడం లేదు. ఐక్యరాజ్య సమితి ప్రత్యేక విభాగమైన అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) 2002లో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవంను ప్రారంభించింది. ప్రపంచంలో అసంఘటిత రంగంలో బాల కార్మికుల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. ఉదాహరణకు ఇళ్లలో పనిచేసే బాలలు. వాస్తవానికి అనేక సందర్భాల్లో బాలకార్మిక వ్యవస్థ ప్రభుత్వ లెక్కల్లోకి రాదని కూడా జాతీయ బాలల హక్కుల కమిషన్ పేర్కొంటోంది. యునిసెఫ్ ప్రకారం దాదాపు సగంమందిబీ ప్రణాళికా సంఘం అంచనా ప్రకారం సుమారు 43 శాతం మంది బాలబాలికలు ఎనిమిదో తరగతిలోపే బడి మాని వేస్తున్నారు. షెడ్యూల్డ్ కులాల్లో ఇది 55% షెడ్యూల్డ్ తెగల్లో 63% దాకా ఉందని అంచనా. బడి మానేసిన ప్రతి పిల్లవాడూ అనివార్యంగా బాలకార్మికుడిగానే జీవిస్తున్నాడని వివిధ అధ్యయనాలు తెలియ జేస్తున్నాయి. ఫలితంగా బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు పెరుగు తున్నాయి. 2005 నాటికి జాతీయ బాలల కార్యాచరణలో భాగంగా బాల కార్మిక వ్యవస్థ నిషేధంతో పాటు బాల్య వివాహాలను పూర్తిగా నిరోధించాలని లక్ష్యంగా పెట్టు కున్నారు. కానీ, ఈ లక్ష్య సాధనలో విఫలమయ్యాం. ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం జరుపు కుంటున్నా ప్రయోజనం లేకుండా పోయింది. అందమైన బాల్యాన్ని లేకుండా చేయడం అతి పెద్ద మానవ హక్కుల ఉల్లంఘన. బాలకార్మిక వ్యవస్థను రద్దు చేయాలన్నా లేదా బాల్య వివాహాలను పూర్తిగా నిషేధించాలన్నా ముందు జరగాల్సింది సార్వత్రిక ప్రాథమిక విద్యను అందుబాటులోకి తేవడం. అందుకే విద్యను ప్రాథమిక హక్కుగా చేశారు. చట్టం అమల్లో భాగంగా బడి బయట ఉన్న పిల్లలను, మధ్యలో మానేసిన వారిని తిరిగి బడిలో చేర్పించడం సవాలుగా మారింది. విద్యా హక్కు చట్టం హామీ ఇచ్చినవిధంగా వీరందరికీ వాళ్ల వయసుకు తగిన తరగతిలో చేర్పించి విద్యనం దించడమూ ఒక సవాలే. మధ్యలో బడి మానేయకుండా చూడటానికి ఎనిమిదో తరగతి వరకూ పిల్లలకు డిటెన్షన్ పద్ధతి ఉండకూడదనిబీ వీరిని సమగ్ర, నిరంతర మూల్యాంకన పద్ధతి ద్వారా పరీక్షించాలని విద్యాహక్కు చట్టం చెబుతోంది. నాణ్యమైన విద్యనందించడం ద్వారా ప్రతి ఒక్కరూ అవసరమైన స్థాయిలో చదువు నేర్చుకుని, తర్వాతి తరగతిలోకి ప్రవేశించ గలిగేలా చేయాల్సిన బాధ్యత పాఠశాలపై ఉంటుందనీ చట్టం పేర్కొంటోంది. బాలలు బాల కార్మికులుగా మారకుండా చేసేందుకు విద్యాహక్కు చట్టంలో అనేక ఇతర నిబంధనలూ ఉన్నాయి. విద్యా సంవత్సరంలో ఏ సమయంలో వచ్చినా తగిన తరగతిలో చేర్చుకోవాలి. అవసరమైన అదనపు శిక్షణ ఇవ్వాలి. దండన లేని బోధన అందించాలి. బడిలో ఉండాల్సిన పిల్లలు అందులో చేరక పోవడానికి, మధ్యలో బడి మానేసి బయట ఉండటానికి తల్లిదండ్రుల పేదరికం, సామాజిక వెనక బాటుతనంబీ పిల్లలకు అనుకూలంగా లేని బోధనాంశాలు, బోధనా ప్రణాళిక తదితర కారణాలు ఉన్నాయి. భారత రాజ్యాంగంలోని 24, 39, 45వ అధికరణలు పిల్లలకు శ్రమ దోపిడీ నుంచే కాకుండా ఇతర రక్షణలనూ కల్పిస్తున్నాయి. వయసుకు తగని ఆర్థిక కార్యకలాపాలు, వృత్తుల్లో పని చేయకుండా భారత రాజ్యాంగం పిల్లలకు రక్షణ కల్పిస్తోంది. బాల కార్మిక వ్యవస్థను రూపుమాపడానికి భారత ప్రభుత్వం త్రిముఖ వ్యూహాన్ని అమలు చేస్తోంది. మొదటిది: బాల కార్మిక చట్టాల అమలుబీ రెండోది: బాలల సమగ్రాభివృద్ధికి అవసరమైన ప్రణాళికల రూపకల్పన, అమలుబీ మూడోది: బాల కార్మిక వ్యవస్థ అధికంగా ఉన్న ప్రదేశాలు, రంగాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనా పథకాలను అమలు చేయడం. 1986లో చేసిన బాల కార్మిక వ్యవస్థ నిషేధ, నియంత్రణ చట్టం నోటిఫై చేసిన ప్రమాదకర వృత్తుల్లో బాలకార్మికులుండటాన్ని నిషేధిస్తోంది. ప్రస్తుతం ఇలాంటి 18 ప్రమాదకర వృత్తులను, 65 ప్రమాదకర ప్రక్రియలను గుర్తించారు. రాజ్యాంగంలోని 24, 39, 45వ అధికరణలు పిల్లలకు శ్రమ దోపిడీ నుంచే కాకుండా ఇతర రక్షణలనూ కల్పిస్తున్నాయి. బాలలు ఆరోగ్యంగా జీవించే హక్కు వుంది, సామాజిక భద్రత పొందే హక్కువుంది. ఉచిత నిర్బంధ విద్యను పొందడం బాలల హక్కు. బాలలకు విశ్రాంతిగా వుండే హక్కువుంది. ఆటలు వినోద కార్యక్రమాల్లో పాల్గొనే హక్కు వుంది. ప్రమాదకరమైన పనులు గనుల్లో, పేలుడు పదార్థాల తయారీలో, హోటళ్ళలో బాలల్ని పని చేయించరాదు. మారక ద్రవ్యాల నుండి బాలలను దూరం చేయాలి. వారికి అందుబాటులో వుంచడం, వారి ద్వారా తెటప్పించు కోవడం నేరం.బాలల్ని నిర్భంధించరాదు. లైంగిక ధూషణ చేయరాదు. బాలల సంక్షేమానికై దోపిడి ఏ రూపంలో వున్నా ప్రభుత్వాలు నిషేధించాలి. 18 సంవత్సరాలలోపు వయస్సు బాలల్ని విడుదల చేయటానికి వీలులేని నేరాలకు ఉరి శిక్షగాని, యావజ్జీవ శిక్షగాని విధించరాదు. భారత దేశంలో పుట్టిన 12 మిలియన్ల బాలికల్లో 3 మిలియన్ల మంది తమ 15వ పుట్టిన రోజును, ఒకమిలియన్ మంది తమ మొదటి పుట్టిన రోజును జరుపు కోకుండానే మరణిస్తున్నారు. లింగ విచక్షణ వల్ల ప్రతి ఆరుగురిలో ఒక బాలిక చావుకి గురవుతుంది. 50% బాలబాలికలకు పోషకాహారం అందడం లేదు. బాలురలో 5 గురిలో ఒకరు, బాలికలలో ఇద్దరిలో ఒకరు పోషకాహారం పొందడం లేదు. ఇక 2 సం.ల వయస్సు లోపు శిశువులలో 58% మందికి పూర్తిగా వాక్సినేషన్ అందడం లేదు. 24% పిల్లలకి ఎలాంటి వాక్సినేషన్ ఇవ్వలేదు. దేశంలో 60% పిల్లలు రక్తహీనతకు గురవుతున్నారు. దేశంలోని వ్యాపార లైంగిక వృత్తుల్లో 40% బాల బాలికలే. "ఇంటర్ నేషనల్ సెంటర్ ఆన్ లేబర్" నివేదిక ప్రకారం దేశంలో 25 మిలియన్లు నుంచి 30 మిలియన్ల వరకు బాల కార్మికులున్నారు. దేశంలో 50% బాలలు పాఠశాలలకే వెళ్ళడం లేదు. ఇలా చెప్పుకొంటూ పోత్తే దేశంలో బాలల జీవితం కన్నీటిమయం. నేటి బాలలే రేపటి పౌరులు. నవభారత నిర్మాతలు. ఈ మాటలు వినడానికి వింపుగా వున్నాయి. కాని పైన వివరించిన స్థితిగతులు పరిశీలిస్తే రేపటి పౌరులకు మనం ఇస్తున్న ప్రోత్సాహం ఇదా? అని ఆలోచించక తప్పదు. ప్రపంచంలో మరే దేశంలో లేనంత పెద్ద సంఖ్యలో పిల్లలున్న దేశం మనదే. దేశంలో నేడు 18 సంవత్స రాలలోపు వున్న వారి సంఖ్య 45 కోట్లు. ఇటువంటి యవతరాన్ని ఆరోగ్యకరమైన వాతావరణంలో పెంచి ఆరోగ్యకరమైన పౌరులుగా తీర్చి దిద్దాల్సిన భాధ్యత అందరిపై ఉన్నది. తల్లిదండ్రులు తమ బిడ్డలకు సకాలంలో వాక్సినేషన్ ఇప్పించాలి. విద్యను అందించాలి. ప్రభుత్వం ఆర్యోగ్య, విద్యారంగ అభివృద్ధికి చిత్తశుద్ధితో నిధులు కేటాయించాలి. సమాజంలోని అందరూ బాలల సంక్షేమం తమ సంక్షేమంగా భావించి సంవత్సరంలో ఒక్కరోజు తమ సంపాదనను పిల్లల సంక్షేమానికి విరాళంగా ఇవ్వాలి. 'నేటి బాలలే రేపటి పౌరులు" అనేది నినాదం కాకుండా విధానంగా మారితే దేశంలో బాలల జీవితం ఆనంద దాయకం. మరి ఆరోజుకై అందరం స్పందిద్దాం.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుంది





**జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించిన ఉపాధ్యాయులు**

**మండల విద్యాధికారి గోలి శ్రీనివాస్**

**సంస్థాన్ నారాయణపుర్, జూన్ 11( సూర్య ప్రతినిధి):** పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మండల విద్యాధికారి గోలి శ్రీనివాస్ అన్నారు.జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని మండల కేంద్రంలో నిర్వహించారు. ఇందులో భాగంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలు చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ గోలి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించి ప్రతిష్టాత్మకంగా విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని కోరారు.



ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ నారాయణపుర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రేగట్టె రమాదేవి, ప్రధానోపాధ్యాయులు జి మాధవరెడ్డి, సంధ్యారాణి, పాఠశాల ఉపాధ్యాయులు, రిటైర్డ్ టీచర్ యాదయ్య, ఎమ్మార్పీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన ఆర్టీసీ బస్సు పాసుల చార్జీలు వెంటనే తగ్గించాలి





**రంగారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొంతం మాధవరెడ్డి**

**తుర్కయంజాల్, జూన్ 11, ప్రభాత సూర్య:** రాష్ట్ర ప్రభుత్వం పెంచిన 20% బస్సు చార్జీలు వెంటనే ఉపసంహరించుకోవాలని రంగారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొంతం మాధవరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని రాగన్నగూడ ఎక్స్ రోడ్ బొడ్డు లక్ష్మమ్మ రాములు కాంప్లెక్స్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రంగారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొంతం మాధవరెడ్డి మాట్లాడుతూ పెంచిన బస్సు చార్జీల వలన విద్యార్థులు, రైతులు, పేద ,బడుగు ,బలహీన వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే ముందు ఆర్టీసీ యాజమాన్యం బస్సు చార్జీలు 20 శాతం పెంచడం వలన పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు కార్మికులు కర్షకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని చదువులకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు.ఆర్టీసీ యాజమాన్యం ఇప్పటికే చాలా రోడ్లలో విద్యార్థుల కోసం వారికి సరిపడ బస్సులు నడపడం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఈ పెంచిన బస్సు చార్జీల వలన విద్యార్థులు మరింత కృంగిపోయి చదువుకు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే బస్సు పాస్ చార్జీలపై పునరాలోచించి విద్యార్థులకు వ్యవసాయం సాగు చేసే పంటలు పండించే రైతులకు 60 సంవత్సరాలు నిండిన వృద్ధులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని మాధవరెడ్డి డిమాండ్ చేశారు. రైతు నాయకులు ఎస్. జగన్ మోహన్ రెడ్డి, టీ. బాలయ్య, బి .బీరప్ప, సిపిఐ పార్టీ రాగన్నగూడ కార్యదర్శి గంధం బాలరాజ్, తుర్కయంజాల్ కార్యదర్శి కె. నరేందర్, బ్రాహ్మణపల్లి కార్యదర్శి వీ. కాటమయ్య , కోహెడ కార్యదర్శి రేఖ .అంథాలు , వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో నుండి తొలగించాలనే కాంగ్రెస్ పార్టీ కుట్ర కమీషన్ ముందుకు కేసిఆర్‌ను హాజరుపర్చడం!

**సంస్థాన్ నారాయణపూర్, జూన్ 11( సూర్య ప్రతినిధి):** కేసిఆర్ అంటే అభివృద్ధి,అభివృద్ధి అంటే కేసిఆర్.కేసిఆర్ త్యాగం లేకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఊహించడం కూడా కష్టమే.ప్రత్యేక తెలంగాణాను సాధించిన కేసిఆర్ తెలంగాణ అభివృద్ధికి కీలకమైన పలు ప్రాజెక్టులు చేపట్టారు.అందులో ముఖ్యమైన ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్ట్.గోదావరి నదిపై నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు భారతదేశంలోనే అతిపెద్ద ఎత్తిపోతల ప్రాజెక్ట్.ఇది తెలంగాణలో సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రైతులకు ఒక వరంగా కేసిఆర్ నిర్మించి తెలంగాణ ప్రజల హృదయాలను గెలుచుకున్నాడు.స్వతంత్ర భారతదేశంలో కేవలం నాలుగు సంవత్సరాల కాలంలోనే లక్షల ఎకరాలకు నీరు అందిచే ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తిచేసిన చరిత్ర మన కేసిఆర్ ది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు అరిగోస ఎల్లబోసారు.ప్రత్యేక తెలంగాణ ఎర్పడక ముందు ప్రజలు అన్ని రంగాలలో వెనుకబడిపోయారు.గతంలో బీడు బారిన భూములు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మాగాణి భూములుగా మారినాయి అంటే అది కేవలం కేసిఆర్ త్యాగం వలననే అనే విషయం తెలంగాణ ప్రజలకు తెలియని విషయం కాదు.కేసిఆర్ గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తే నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పరిపాలన చేయడం చేతకాగ కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయని జస్టిస్ పిసి ఘోష్ ఆద్వర్యంలో ఒక కమీషన్ వేసి ఆ కమీషన్ వద్దకు కేసిఆర్ ని హాజరు కావాలని చెప్పడం యావత్తూ తెలంగాణ సమాజం జీర్ణించుకోలేని విషయం. తెలంగాణ ప్రజల గుండెలలో ,తెలంగాణ ప్రజల మనసులలో నుండి కేసిఆర్ ను తొలగించి వేయాలనే కాంగ్రెస్ పార్టీ కుట్ర తప్ప మరొకటి కాదు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలు దైవంగా భావించే కేసిఆర్ ని కమీషన్ ముందు హాజరు పర్చగలరు కానీ కేసిఆర్ కు ప్రజల గుండెల్లో ఉన్న ప్రేమను మాత్రం ఎన్నటికి తొలగించలేరు.ఒక అబద్ధాన్ని వెయ్యిసార్లు చెప్పినంత మాత్రనా అబద్ధం ఎప్పటికీ నిజం కాదు అనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ తెలుసుకుంటే మంచిది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నర్రీ నరసింహ, మాజీ ఎంపీటీసీ గడ్డం పెంటయ్య, గ్రామశాఖ అధ్యక్షులు సిలివేరు బిక్షం, టిఆర్ఎస్వి మునుగోడు నాయకులు కద్దాల కృష్ణ, టిఆర్ఎస్ మునుగోడు నియోజకవర్గ నాయకులు రాచకొండ గిరి తదితరులు పాల్గొన్నారు.



## సాంబరాజు రవి సేవలు మరువలేనివి : గోపి రజక

**రవి లేకపోవడం రజక సంఘాలకు తీరని లోటు - ఓరుగంటి వెంకటయ్య**

**కీ శే సాంబరాజు రవి ద్వితీయ వర్ధంతి నివాళి**



**హైదరాబాద్, జూన్ 11(సూర్య ప్రతినిధి):** హైదరాబాద్ నల్లకుంట శతాబ్ది భవనంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొమ్మరాజు కృష్ణ అధ్వర్యంలో బుధవారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి (టిఆర్ఆర్ఎస్ ) మాజీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కీఎశే ఎ డాక్టర్ సాంబరాజు రవి ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. భౌతికంగా వారు మా మధ్యన లేకున్నా రజక జాతికి చేసిన సేవలు చిరస్మరణీయం.వారు మా మధ్య లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. సాంబరాజు రవి మరణించి రెండు సంవత్సరాలైన వారి జ్ఞాపకాలు అలాగే ఉన్నాయని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బడుగు బలహీన వర్గాల ఐక్యవేదిక అధ్యక్షులు ఎరుకల మహేందర్ గౌడ్,తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర కోశాధికారి ఓరుగంటి వెంకటయ్య,రాష్ట్ర కళామండలి ప్రధాన కార్యదర్శి యామంకి యుగేంధర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బాసరాజుల యాదగిరి, టిఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతూరి రవి , హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు మాచెర్ల అర్జున్,రజక సీనియర్ నాయకులు కొత్ర సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెబోయిన వేణు యాదవ్ ను సన్మానం చేసిన చౌటుప్పల్ యాదవ సంఘ నాయకులు



**చౌటుప్పల్ , జూన్ 11( సూర్య ప్రతినిధి ):** భారతీయ జనతా పార్టీ మున్సిపల్ నూతన కార్యవర్గం విస్తరణలో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లికి చెందిన గుండెబోయిన వేణు యాదవ్ ను నియమించడం పట్ల హర్షం వ్యక్తపరుస్తూ బుధవారం అఖిల భారత యాదవ మహాసభ చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ యాదవ్ అధ్యక్షతన వారిని సన్మానం చేశారూ. ఈ సందర్బంగా చినుకని మల్లేష్ యాదవ్ మాట్లాడుతు..యాదవులు అన్ని రంగాలలో ఎదగాలని ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాఅధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్, నల్ల పర్వతాలు యాదవ్, ఆవుల ఏసు యాదవ్, గంగనబోయిన వెంకటేష్ యాదవ్, మార్గం నర్సింహా యాదవ్, నల్ల గణేష్ యాదవ్,గజ్జి పాండు యాదవ్, మార్గం వెంకటేష్ యాదవ్,మార్గం స్వామి యాదవ్,ఆవుల ఇస్తారీ, ఎర్రసాని విజయ్ కుమార్ యాదవ్, ఆవుల రాజు యాదవ్,మెండే మల్లేశం యాదవ్, మెండే బుచ్చయ్య యాదవ్, ముక్కెర్ల రాజు యాదవ్, యముడాల సాయికృష్ణ యాదవ్,కడారి ఐలయ్య యాదవ్, ఎర్రగోని మల్లేష్ యాదవ్,గుండెబోయిన రమేష్ యాదవ్, చినుకని శివప్రసాద్ యాదవ్, చినుకని యువరాజు యాదవ్,గుండెబోయిన సత్యనారాయణ యాదవ్, జాల అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఆలోచన సాధన సమితి (మాస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన - గోద మల్లికార్జున్ గౌడ్



**చౌటుప్పల్, జూన్ 11( సూర్య ప్రతినిధి) :** మన ఆలోచన సాధన సమితి మాస్ వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో నూతన రాష్ట్ర కమిటీని బుధవారం రోజున ఏర్పాటు చేశారు. ఈ యొక్క కమిటీలో మునుగోడ నియోజకవర్గం, చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి గ్రామానికి చెందిన గోదా మల్లికార్జున్ గౌడ్ ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ ఎన్నికకు సహకరించిన పెద్దలకు గడ్డం నర్సింహా గౌడ్, దొంత ఆనందం, పూస నర్సింహా బెస్త కి ధన్యవాదాలు తెలుపుతూ గోద మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ లో కీలకమైన బాధ్యతను అప్పగించినందుకు (మాస్) అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు కి కృతజ్ఞతలు తెలుపుతూ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశమైనటువంటి అన్ని రంగాలలో రాజకీయ, ఆర్థిక, సామాజికంగా వెనుకబడి గ్రామాలలో ఉన్న బీసీలను, కుల వృత్తులు చేసుకునే వారిని రాజకీయపార్టీలకు అతీతంగా బీసీలను చైతన్య పరచడమే ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం.ఈ సంస్థ నియమ నిబంధనలకు లోబడి, బీసీల ఐక్యతకు నా వంతు కృషి చేస్తానని తెలపడం జరిగింది .

## మర్రిగూడ మండలంలో పంపిణీకి సిద్ధంగా ఉన్న పాఠ్యపుస్తకాలు



**సూర్య మర్రిగూడ ప్రతినిధి** రేపటి నుంచి పాఠశాల లు పునః ప్రారంభం కానున్నాయి మర్రిగూడ మండలంలో 18 ప్రాథమిక పాఠశాలలు 6 ప్రాథమిక ఉన్నత 7 జిల్లా పరిషత్ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు సిద్ధం ఉన్నాయని %వీజూ% బిట్టు శ్రీనివాస్ తెలిపారు సీఆర్పీలుగా పాఠశాల తరగతుల వారిగా పాఠ్యపుస్తకాలను అమర్చినట్లు తెలిపారు

## మర్రిగూడ అమ్మ మాట అంగన్వాడి  కార్యక్రమం



**సూర్య ప్రతినిధి మర్రిగూడ** మర్రిగూడ లోని అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్లు నిర్వహించారు మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులను అంగన్ బడి పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు ఈ కార్యక్రమంలో సిపిడిఓ సక్కుబాయి ఎంఈఓ శ్రీనివాస్ డిటి చంద్రశేఖర్ యూసుఫ్ యశోద శ్రీలత పాల్గొన్నారు

## మర్రిగూడ మండలంలో
## వినూతన బడిబాట కార్యక్రమం



**సూర్య ప్రతినిధి మర్రిగూడ** మర్రిగూడ మండలంలో రామ్ రెడ్డి పల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం వినూతనంగా నిర్వహించారు ఏరువాక పౌర్ణమి రోజు రైతుల వద్దకు వెళ్లి వారి పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను రైతుల పొలాల వద్దకు వెళ్లి వచ్చింది ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజనం పాఠ్యపుస్తకాలు తరగతి గదులు గురించి క్లుప్తంగా వివరించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాడిగ అంజయ్య మరియు వెంకటేశ్వర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## గిరిజన బాలుర గురుకుల ఇంటర్మీడియట్
## దరఖాస్తులకు ఆహ్వానం

ప్రిన్సిపాల్ నందగిరి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపుర్, జూన్ 11( సూర్య ప్రతినిధి ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలం కేంద్రంలోని గిరిజన బాలుర గురుకుల ఇంటర్మీడియట్ కళాశాలలో మిగిలిన ఖాళీల భర్తీకి అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి. ఎంపిసి,బైపిసి గ్రూపులలో ప్రవేశాలు కలదు. యస్.టి ( ఎస్టి) విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా ప్రిన్సిపాల్ నందగిరి లింగస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశం కోసం అభ్యర్థులు క్యాస్ట్ సర్టిఫికేట్, ఇన్కమ్ సర్టిఫికేట్, ట్రాన్స్ఫర్ మెమో (టీ.సి) వంటి పత్రాలతో కళాశాలలో ప్రత్యక్షంగా 16-06-2025 రోజున హాజరై అడ్మిషన్ నమోదు చేసుకోవలెను.

## వైసీపీలో జాయినింగ్స్‌కు
## గ్రీన్ సిగ్నల్

**గుంటూరు :** వైసీపీలో రాజీనామాలు చేసే వారి సంఖ్య క్రమంగా తగ్గుతున్నట్లు కనిపిస్తుంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది పూర్తయిన నేపథ్యంలో ఇప్పటికే వెళ్లాల్సిన నేతలు వెళ్లిపోయారు. రాజ్యసభ సభ్యులు నలుగురు వెళ్లిపోగా, శాసనమండలి సభ్యులు మాత్రం ఆరుగురు వరకూ వెళ్లిపోయారు. శాసనసభకు ఎన్నికయిన పదకొండు మందిలోనూ, లోక్ సభకు ఎన్నికైన ముగ్గురిలోనూ ఏ ఒక్కరూ పార్టీని వీడలేదు. వీరంతా పార్టీని అంటిపెట్టుకునే ఉన్నారు. ఏదైనా రాజీనామాలు ఉంటే మొదటి ఏడాదిలోనే ఉంటాయి. ఇక ఏడాది సమయం పూర్తి కావడంతో పాటు వైసీపీ కి కొంత అనుకూల వాతావరణం ఏర్పడుతుందన్న సంకేతాలు కనిపిస్తుండటంతో ఇక రాజీనామాలు దాదాపు ఆగినట్లే అనుకోవాలి. ఒకరకంగా చూసుకుంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత టీడీపీ నుంచి రాజీనామాలు లేవు. అయితే తాజాగా రాజంపేట టీడీపీ నేత సుగవాసి సుబ్రహ్మణ్యం రాజీనామా చేయడంతో ఒకింత ఆ పార్టీకి షాక్ తగిలినట్లయింది. అధికార పార్టీకి ఏడాదిలోనే రాజీనామాలు మొదలవ్వడం, వైసీపీకి రాజీనామాలు ఆగిపోవడంతో ఒకింత ఫ్యాన్ పార్టీ అధినేత ఊపిరి పీల్చుకున్నారు. కూటమిలో మూడు పార్టీల నేతల మధ్య సఖ్యత లేకపోవడంతో పాటు నియోజకవర్గాల్లో విభేదాలు తీవ్ర స్థాయిలో ఉండటంతో లోకల్ గా ఉండే వైసీపీ నేతలు కూడా తమ ఆలోచనను మార్చుకున్నారని చెబుతున్నారు. నిన్న మొన్నటి వరకూ అవసరమైతే కూటమిలోని ఏ పార్టీలోనైనా చేరేందుకు సిద్ధమయ్యేందుకు ప్రయత్నించిన వైసీపీ నేతలు ఇప్పుడు పార్టీని వీడే ఆలోచనను మార్చుకున్నారు. వీడిన నేతలు... పైగా గత ఎన్నికలకు సమయంలో టిక్కెట్లు రాని కొందరు పార్టీని వీడి కొందరు వెళ్లిపోయారు. చివరి నిమిషంలో టిక్కెట్ కోసం కాంగ్రెస్ వంటి పార్టీల్లో చేరి పోటీ చేసి చేతులు కాల్చుకున్నారు. ఓటమి పాలయిన తర్వాత తిరిగి వైసీపీలోకి చేరేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని తెలిసింది. ముందుగా జిల్లా పార్టీ అధ్యక్షులతో టచ్ లోకి వెళ్లిన నేతలు జగన్ అనుమతి కోసం ఎదురు చూస్తున్నారని తెలిసింది. వచ్చే ఎన్నికలకు తాము పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని, తమకు ఉన్న ఆర్థిక బలంతో పాటు అనుచరుల బలం, ఓటు బ్యాంకు విషయాన్ని కూడా గుర్తు పెట్టుకోవాలని కొందరు నేతలు జిల్లా స్థాయి నేతలను అప్రోచ్ అవుతున్నట్లు సమాచారం. జగన్ గ్రీన్ సిగ్నల్ కోసం... అయితే వైసీపీ అధినేత వైఎస్ జగన్ నుంచి గ్రీన్ సిగ్నల్ అందకపోవడంతో చేరికలు ఇంకా మొదలు కాలేదని వైసీపీ సీనియర్ నేతలు చెబుతున్నారు. జగన్ అన్ని నివేదికలు చూసిన తర్వాత వారిలో కొందరి చేరికలకు అంగీకరించే అవకాశముందని తెలిసింది. ఇందులో రాయలసీమకు చెందిన నేతలు కొందరున్నారని చెబుతున్నారు. ఇక ఎస్సీ రిజర్వడ్ నియోజకవర్గానికి చెందిన నేతలు కూడా గత ఎన్నికల్లో టిక్కెట్ రాక పార్టీని వీడి వెళ్లిపోయారు. వారిలో కూడా కొందరు తిరిగి వైసీపీ గూటికి చేరుకునే ప్రయత్నం చేస్తుండటం విశేషం. అయితే జగన్ అన్ని రకాలుగా ఆలోచించి, నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులను అధ్యయనం చేసిన తర్వాత చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తారని తెలిసింది.

# గురుకులాల విద్యాసంస్థలలో వసతులు కల్పించాలి

### తెలంగాణ రాష్ట్ర బీసీ గురుకుల విద్యాసంస్థల సెక్రటరీ సైదులుని కలిసిన ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్



**సంస్థాన్ నారాయణపూర్, జూన్ 11(సూర్య ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర బీసీ గురుకుల విద్యాసంస్థల సెక్రటరీ సైదులు ని కలిసిన ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్, బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు గందమళ్ళ ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.. విషయం : మరికొన్ని రోజుల్లో విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గురుకుల విద్యా సంస్థల సమస్యల గురించి. మేము బిజెపి ఓబీసీ మోర్చా తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని బీసీ గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యల మీద మీ దృష్టికి తీసుకువచ్చే విషయాలు ఏమనగా గత విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని బీసీ గురుకుల పాఠశాలలో సమస్యల గురించి మిమ్మల్ని మేము కలిసి వినతి పత్రం ఇచ్చాము పోయిన ఏడాది గతంతో పోలిస్తే బీసీ గురుకులాలలో సమస్యలు కాస్త తగ్గుముఖం పట్టినాయి అయితే మరికొన్ని రోజుల్లో విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా ఈ విద్యా సంవత్సరంలో కూడా సమస్యలు రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని మీ హయాంలో గురుకులాలు మరింత ఉన్నతమైన స్థానాలకు పోవాలని కోరుకుంటూ ఈ దిగువ సమస్యలను మీ దృష్టికి తీసుకురాదలిచాము బీసీ గురుకులాలలో విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా తక్షణమే పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా ఏర్పాట్లు చేయాలి. వందలాది మంది విద్యార్థులకు ఒకటి రెండు మూడు బాత్రూములు ఉన్నట్లు గతంలో మా దృష్టికి వచ్చాయి. కావున సరిపడా టాయిలెట్స్ ఏర్పాటు చేయాలి గురుకులాలు 90% అద్దె భవనాల్లో ఉండడం కారణంగా గతంలో అద్దె చెల్లించని ప్రభుత్వాలు భవన యజమానులు తాళాలు వేసుకున్నారు కావున తక్షణమే అద్దెలు చెల్లించి విద్యార్థులకు అసౌకర్యం లేకుండా చేయాలి. ఇంటర్మీడియట్ విద్యా సంవత్సరం ఇప్పటికే జూన్ 2 తారీఖున ప్రారంభం అయిన సందర్భంగా వారికి పాఠ్యపుస్తకాలు అందలేదని మా దృష్టికి వచ్చింది తక్షణమే వారందరికీ పాఠ్యపుస్తకాలు అందించాలి. ఈ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టేందుకు చర్యలు తీసుకుంటూనే మంచినీరు సదుపాయం కల్పించేందుకు వాటర్ ప్యూరిఫైయర్లు తగిన రీతిలో ఏర్పాటు చేయాలి. గురుకులాలలో ఉన్న ఖాళీలను టీచింగ్ నాన్ టీచింగ్ వెంటనే భర్తీ చేయాలి. గురుకులాలలో పనిచేస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ బదిలీల కోసం పెట్టుకున్న దరఖాస్తులను పరిష్కరించి వారి వారి సొంత జిల్లాలకు పంపించేలా ఏర్పాటు చేయాలి. గురుకులాలలో ఇంటర్మీడియట్ డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థులకు ఇండియన్ సివిల్ సర్వీసెస్, తెలంగాణ రాష్ట్ర పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేలా శిక్షణ ఇచ్చేలా ఏర్పాటు చేయాలి. కొన్ని గురుకులాలలో విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా అనేక రిపేర్లు చేపించని కారణంగా శిథిలావస్థలో ఉన్నాయి కావున వెంటనే బాత్రూంలకు డోర్స్, హాస్టల్లో బెడ్స్ లాంటివి తక్షణం ఏర్పాటు చేయాలి. గురుకులాలకు శాశ్వత భవనాలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది కావున ఆ వైపుగా అడుగులు వేసేందుకు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలి. ఇప్పటికే గురుకులాలలో పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను ఈ విద్యా సంవత్సరంలో కూడా కొనసాగేలా చర్యలు తీసుకోవాలి.ప్రతి గురుకుల పాఠశాలలో కాంట్రాక్టు పద్ధతిలో సేవలందిస్తున్న సిబ్బందికి సమయానికి జీతాలు బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి. గురుకులాలలో ఉండే విద్యార్థులకు ముఖ్యంగా ఆరోగ్య రక్షణ విషయంలో అవసరమైన మందులు ఏర్పాటు హాస్పిటల్ సౌకర్యం డాక్టర్లు, నర్సులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. గత విద్యా సంవత్సరంలో కొన్ని గురుకుల పాఠశాలలో మత సంబంధిత బోధనలు జరిగినవన్నీ మా దృష్టికి వచ్చింది కావున భవిష్యత్తులో అలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి. బీసీ గురుకుల లో ఐదో తరగతిలో మిగిలిన అడ్మిషన్లను ఎస్సీ ఎస్టీలకు ఇస్తూ బీసీల అవకాశాలకు గండి కొడుతున్నట్లు మా దృష్టికి వచ్చింది కావున బిసి గురుకులాలలో సీట్లను బీసీలకే ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. ఇంటర్మీడియట్ కాలేజీలలో ఆన్లైన్ అప్లికేషన్ పెట్టుకున్న వాళ్లకే అడ్మిషన్లు ఇస్తున్నారని తెలిసింది కావున ఆన్లైన్ పోర్టల్ ఇప్పటికే మూసివేశారు ఎవరైనా నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వారు ఆర్థిక సమస్యలు ఉన్నవారికి మానవతా దృక్పథంతో మిగిలిన అడ్మిషన్లను ఇవ్వాల్సిందిగా మనవి. గురుకులాలలో పనిచేస్తున్న టీచర్లు ప్రిన్సిపల్ లెక్చరర్ల ట్రాన్స్ఫర్లను వెంటనే పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలి.

4 గురుకులాల్లో పని చేస్తున్న సిబ్బంది యొక్క ప్రమోషన్లను ఎన్నో ఏళ్ల నుంచి పెండింగ్లో ఉన్నట్టు మా దృష్టికి వచ్చింది కావున వాటిని పరిష్కరించాలని కోరుతున్నాం.

గురుకులాలలో ఏ జీవో అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్లను నియమించాలి.బీసీ గురుకులాలలో ఖాళీగా ఉన్న ఆర్ సి ఓ పోస్టులను వెంటనే నింపి బాధ్యతలు అప్పగించాలి.

గురుకులాలలో ఖాళీగా ఉన్న స్వీపింగ్, శానిటేషన్ పోస్టులను నింపి పరిశుభ్రమైన వాతావరణం కోసం సిబ్బందిని నియమించాలి. 6,7, 8 తరగతులలో మిగిలిన బ్యాక్ లాగ్ ఉన్న ఖాళీలను నిరుపేద ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు వారి పిల్లలకు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి.

గత ఏడాది కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత బీసీ గురుకులాలలో విద్యార్థులకు కేవలం అకాడమిక్ పాఠాలు మాత్రమే కాకుండా ఇతర ట్రెకింగ్ సేలింగ్ లాంటి వాటిల్లో శిక్షణ ఇచ్చి ఎవరెస్టు ఎక్కడం కోసం పిల్లల్ని పంపించడం గొప్ప విషయం ఇలాగే వచ్చే ఏడాది కూడా మరింతమందికి శిక్షణ కల్పించాలని కోరుతున్నాం.

గురుకులాలలో అవినీతి అక్రమాలకు తావు లేకుండా అవినీతికి పాల్పడిన అధికారులను తక్షణమే సస్పెండ్ చేస్తూ వారికి తగిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నారు.

తద్వారా అకాడమిక్ వ్యవస్థ బలోపేతం అవుతుంది వచ్చే విద్యా సంవత్సరంలో కూడా క్రమశిక్షణ అవినీతి అక్రమాల విషయంలో నిక్కచ్చిగా వ్యవహరించాలని కోరుతున్నాం.

గురుకులాలలో చదువుతున్న విద్యార్థులు దేశస్థాయిలో జరిగే పోటీ పరీక్షలు అయినా ఐఐటి, నీట్ అడ్మిషన్లు పొందేందుకు తగిన రీతిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కోరుకుంటున్నాము.

ఈ కార్యక్రమం లో ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు సంజయ్ గానాతే,కార్య దర్శిలు జక్కలి రాజు యాదవ్ ప్యారసాని వెంకటేష్ అధికార ప్రతినిధిలు శంకరొళ్ల రవి కుమార్ రాజు నేత (ఓయూ) శరథసింగ్ ఠాగూర్ మల్లేష్ సందీప్ యాదవ్ పాల్గొన్నారు..

# రాజీనామాలకు ఆమోదం ఎప్పుడు...



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పా టయి ఏడాది కావస్తుంది. వైసీపీ అధికారం కోల్పోవడంతో అనేక మంది నేతలు పార్టీకి రాజీనామా చేశారు. అధికార పార్టీలోకి చేరిపోయేందుకు సిద్ధమవుతున్నారు. అందులో ప్రధానంగా ఎమ్మెల్సీలు చాలా మంది ఇప్పటికే వైసీపీతో పాటు ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేశారు. అయితే వారు గత కొంత కాలం నుంచి రాజీనామాలు ఆమోదించాలంటూ శాసనమండలి ఛైర్మన్ కు మొరపెట్టుకుంటున్నారు. అయితే ఇంత వరకూ రాజీనామాలు ఆమోదం పొందలేదు. మరొక వైపు రాజీనామా చేసిన ఎమ్మెల్యేలు అధికార పార్టీలో చేరేందుకు కూడా దారి రెడీ కాలేదు. రాజీనామా చేసిన వారిలో కొందరిని ఇంకా పార్టీలో చేర్చుకోలేదు. పోతుల సునీత ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. అయితే ఆమె రాజీనామాను శాసనమండలి ఛైర్మన్ ఆమోదించలేదు. అదే సమయంలో పోతుల సునీతను టీడీపీలో కూడా చేర్చుకోలేదు. పోతుల సునీతను పార్టీలోకి చేర్చుకోవద్దంటూ సొంత పార్టీ నేతల నుంచే అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. నాడు అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేశ్ పై విమర్శలు చేసిన పోతుల సునీతను పార్టీలోకి ఎలా చేర్చుకుంటారని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష సూటిగానే ప్రశ్నించారు. కేవలం శిరీష మాత్రమే కాదు టీడీపీ నేతలు, కార్యకర్తల నుంచి కూడా పెద్దయెత్తున విమర్శలు సోషల్ మీడియాలో కనపడటంతో ఆమెను పార్టీలోకి తీసుకోలేదు. ఒక కడప జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ, శానమండలి డిప్యూటీ ఛైర్మన్ జకియా ఖానమ్ కూడా పార్టీకి, తన పదవికి రాజీనామా చేశారు. జకియా ఖానమ్ రాజీనామా కూడా ఇంత వరకూ శాసనమండలి ఛైర్మన్ ఆమోదం పొందలేదు. తిరుమలలో టిక్కెట్ల కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొనడంతో జకియా ఖానమ్ ను టీడీపీ దూరం పెట్టింది. జనసేనలో చేరాలనుకున్నప్పటికీ అది కుదరలేదు. చివరకు జకియా ఖానమ్ బీజేపీలో చేరి కూటమి పార్టీలో కుదురుగా ఉండే ప్రయత్నం చేసింది. జకియా ఖానమ్ రాజీనామా ఆమోదం పొందితే అది బీజేపీకి దక్కే అవకాశముంది. ఎందుకంటే తమ పార్టీకి చెందిన నేత రాజీనామాతో ఖాళీ అయిన స్థానాన్ని తమకు ఇవ్వాలని కమలనాథులు పట్టు బట్టే అవకాశముంది. రాజీనామాలు ఆమోదం పొందక... ఇక మరో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ కూడా వైసీపీతో పాటు ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఆయన టీడీపీ నేతలతో భేటీ అయ్యారు. అధికారికంగా మాత్రం టీడీపీలో చేరలేదు. కానీ మర్రి రాజశేఖర్ రాజీనామాను కూడా ఆమోదించలేదు. వైసీపీ ఎమ్మెల్సీలుగా ఉన్న కర్రి పద్మశ్రీ, పోతుల సునీత, బల్లి కల్యాణ చక్రవర్తి, జయ మంగళ వెంకట రమణ, మర్రి రాజశేఖర్, జకియా ఖానంలు తమ పదవులకు రాజీనామాలు చేశారు. అయితే వీరిలో ఎవరి రాజీనామాలు ఆమోదం పొందకపోవడంతో వీరు ఏ పార్టీలో ఉన్నారన్నది ఇంకా అర్థం కాకుండా ఉంది. మండలి ఛైర్మన్ వీరిని మరొకసారి విచారించి రాజీనామాలు ఆమోదిస్తారని చెబుతున్నా ఏడాది కాలం పూర్తి అవుతున్నా కొత్త వారికి అవకాశం ఇవ్వాలన్న కూటమి పార్టీలకు కుదరడం లేదు. రాజీనామాలు ఆమోదం పొందితే వీరి స్థానంలో కొత్త వారికి అవకాశాలు వస్తాయి. అందుకోసం చాలా మంది ఎదురు చూస్తున్నారు. కానీ రాజీనామాలు మాత్రం ఆమోదం పొందడం లేదు.

# సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేసవి సెలవుల అనంతరం బడులు ప్రారంభమైన తొలిరోజే విద్యార్థులకు 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు' పంపిణీ చేసేందుకు కూటమి సర్కార్ ఏర్పాట్లు చేస్తుంది. జూన్ 12న స్కూళ్లు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు కిట్లు అందించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జూన్ 20లోపు పంపిణీ పూర్తి చేయాలని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించింది. ఈ కిట్‌లో ఒక్కో విద్యార్థికి పాఠ్య పుస్తకాలు, వర్క్, నోట్‌బుక్‌లు, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ, 3 జతల యూనీఫాం, బ్యాగ్, బూట్లు, 2 జతల సాక్సులు, బెల్ట్ అందించనున్నారు. ఒకటో తరగతి విద్యార్థులకు పిక్టోరియల్ డిక్షనరీని ఇవ్వనున్నారు. ఇప్పటికే దాదాపు 95 శాతం పాఠ్యపుస్తకాలు మండల కేంద్రాలకు చేరాయి. జూన్ 1వ తేదీ నుంచే ఇంటర్మీడియట్ విద్యార్థులకు కొత్త విద్యా సంవత్సరం ప్రారంభంకావడంతో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇప్పటికే నోట్‌బుక్‌లు, పాఠ్యపుస్తకాలను విద్యాశాఖ అందించింది.ప్రతి విద్యార్థికి అందించే విద్యార్థి మిత్ర కిట్‌పై ప్రభుత్వం సగటున రూ.2,279 ఖర్చు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు మొదటి సెమిస్టర్‌కు 1,67,81,374 పాఠ్యపుస్తకాలు అవసరం కానున్నాయి. వీటిలో ఇప్పటి వరకు దాదాపు 1,60,11,028 పుస్తకాలు ఆయా జిల్లా కేంద్రాలకు పంపించడం జరిగింది. అక్కడి నుంచి మండలాలకు 1,59,24,360 చేరాయి. అక్కడి నుంచి పాఠశాలలకు అన్ని వస్తువులు కలిపి కిట్‌గా అందించనున్నారు.2025-26 విద్యా సంవత్సరానికి 35,94,774 మంది విద్యార్థులకు కిట్లు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి రూ.953.71 కోట్లు ఖర్చు కానుంది. 1 నుంచి 8 తరగతుల విద్యార్థులకు ఏకరూప దుస్తులకు కుట్టుకూలి కింద రూ.120 అందిస్తారు. ఇక 9, 10 తరగతుల వారికి రూ.240 చెల్లించనున్నారు. ఏకరూప దుస్తులను ఈ ఏడాది సరికొత్త రంగులో అందించనున్నారు. ఆలీవ్ గ్రీన్ ప్యాంట్-గౌను, లైట్ ఎల్లో, గ్రీన్ చారల చొక్కా అందించనున్నారు. ఇక ఆరో తరగతి విద్యార్థులకు ఆంగ్లం-ఆంగ్లం-తెలుగు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు అందించనున్నారు.

# బిజినెస్

## బైక్ కొనలానుకుంటున్న వారికి ఇదే మంచి ఛాన్స్



కవాసకి మోటార్‌సైకిల్స్‌పై భారీ తగ్గింపులను ప్రకటించింది. జూన్ 2025 వరకు, నింజా 500, 900, ఎలిమినేటర్ వంటి బైక్‌లపై రూ.45,000 వరకు డిస్కౌంట్ లభిస్తుంది. ఈ ఆఫర్ నగరాలు, డీలర్‌షిప్‌లను బట్టి మారవచ్చు. కుర్రకారు స్పోర్ట్స్ బైకులంటే పడిచస్తారు. వాటిని రోడ్లపై రైయ్ రైమ్ మంటూ పరుగులు పెట్టించాలని కలలు కంటూ ఉంటారు. కానీ, ప్రస్తుతం బైక్‌లు ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. దాంతో చాలా మంది కుర్రాళ్ల బైక్ కల కలగానే ఉండిపోతుంది. అలాంటి వారికోసమే అన్నట్లు.. ఓ స్పోర్ట్స్ బైక్ కంపెనీ భారీ ఆఫర్‌తో ముందుకొచ్చింది. కవాసకి ఇప్పుడు దేశంలోని తన ప్రసిద్ధ బైక్ లైనప్‌పై డిస్కౌంట్లను ప్రకటించింది. నింజా 500, 900, ఎలిమినేటర్, మరిన్నింటిపై రూ. 45,000 విలువైన డిస్కౌంట్లను పొందవచ్చు. అయితే ఈ ఆఫర్ లభ్యత, నగరం, డీలర్‌షిప్‌కు భిన్నంగా ఉండవచ్చు. కవాసకి నింజా 500: జూన్ 2025 లో కవాసకి నింజా 500 పై రూ.45,000 వరకు తగ్గింపు లభిస్తుంది. ఇందులో 451ఎఎ, లిక్విడ్-కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజన్ ఉంది, ఇది 45.4 ప్రజూ, 43.6 చీఎ టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. ఇది రూ.5.29 లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరకు లభిస్తుంది. కవాసకి 900: కవాసకి ప్రస్తుతం 900 పై రూ.40,000 వరకు తగ్గింపును అందిస్తోంది. దీని ప్రారంభ ధర రూ.9.52 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఈ సూపర్‌నేక్డ్ మోటార్‌సైకిల్ 948%ఎఎ, లిక్విడ్-కూల్డ్, ఇన్‌లైన్-ఫోర్ ఇంజిన్‌తో పనిచేస్తుంది, ఇది 125 ప్రజూ, 98.6 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. కవాసకి నింజా 650: కవాసకి నింజా 650 బైక్ 649ఎఎ, లిక్విడ్-కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజిన్ తో పనిచేస్తుంది, ఇది 68 ప్రజూ పవర్, 64 చీఎ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. దీని ప్రారంభ ధర రూ. 7.27 లక్షలు (ఎక్స్-షోరూమ్) నుండి లభిస్తుంది. కవాసకి వెర్సిస్ 650: జూన్'25లో కవాసకి వెర్సిస్ 650 రూ.20,000 వరకు ఆఫర్‌లను అందుకుంటుంది. ఇది 649ఎఎ, లిక్విడ్-కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజిన్‌ను కలిగి ఉంటుంది, ఇది 68 ప్రజూ, 61 చీఎ టార్క్‌ను అందిస్తుంది. దీని ప్రారంభ ధర రూ.7.93 లక్షలు (ఎక్స్-షోరూమ్). కవాసకి ఎలిమినేటర్: కవాసకి ఎలిమినేటర్ 451ఎఎ, లిక్విడ్-కూల్డ్ ఇంజిన్‌తో పనిచేస్తుంది, ఇది 5.62 లక్షలు (ఎక్స్-షోరూమ్) బయటకు నెట్టగలదు. కవాసకి ప్రస్తుతం జూన్ 2025లో ఎలిమినేటర్‌పై రూ.20,000 వరకు తగ్గింపును అందిస్తోంది.

## ఎంఎస్ఎంఈలకు మరింత చేయూత

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్ఎంఈ) ఎగుమతులకు మరింత చేయూత ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ సంస్థలు ఏదైనా కొత్త దేశం లేదా కొత్త ఎగుమతిదారులకు తమ ఉత్పత్తులు ఎగుమతి చేయాలంటే అందుకు అయ్యే పూర్తి రిజిస్ట్రేషన్ చార్జీలు భరించాలని యోచిస్తోంది. ప్రస్తుతం స్విట్జర్లాండ్ పర్యటలో ఉన్న కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి పీయూష్ గోయెల్ ఈ విషయం వెల్లడించారు. ఇందుకోసం ప్రత్యేక పథకాన్ని తీసుకువస్తామన్నారు. ఈ పథకం ఎగుమతుల ప్రోత్సాహక మిషన్ (ఈపీఎం)లో భాగంగా ఉంటుందన్నారు. ఎగుమతుల రంగంలో ఉన్న దేశీయ కంపెనీలు విలువ జోడింపు, తమ బ్రాండ్ల ప్రచారంపై దృష్టి పెట్టాలని గోయెల్ కోరారు. ఈయూతో వాణిజ్య ఒప్పందం: స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కోసం యూరోపియన్ యూనియన్ దేశాలతో జరుగుతున్న చర్చలు ఏడాది లేదా ఏడాదిన్నరలో ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉందని గోయెల్ తెలిపారు. ఈ ఒప్పందం అమల్లోకి వస్తే భారత-ఈయూ వాణిజ్యం ఆటుపోట్లు లేకుండా స్థిరంగా వృద్ధి సాధిస్తుందన్నారు. బ్రిటన్, యూఏఈలతో కుదుర్చుకున్న తరహాలోనే ఇతర దేశాలతోనూ ఎఫ్‌టీఏలు కుదుర్చుకునేందుకు చర్చలు జరుపుతున్నట్టు వెల్లడించారు. భారత్‌లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు స్విట్జర్లాండ్ కంపెనీలు ముందుకు రావాలని కోరారు. ఇందుకోసం ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఏర్పాటు చేసేందుకూ సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు.

# రికార్డుల మీద రికార్డ్ సృష్టిస్తోన్న వెండి ధర

బంగారం తర్వాత ఎక్కువగా కొనడానికి ఆసక్తిని చూపించే లోహం వెండి. కొన్ని సంవత్సరాల క్రితం వరకూ వెండి చాలా సాధారణంగా ఉపయోగించబడేది.. అయితే ఇప్పుడు వెండిని వివిధ రకాలుగా ఉపయోగిస్తున్నారు. వెండి కరెన్సీగా, ఆభరణాల తయారీలో, కొన్ని పారిశ్రామిక ప్రక్రియలలో ఉపయోగిస్తున్నారు. అంతేకాదు ముదుపరులు వెండిని మంచి పెట్టుబడిగా కూడా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో వెండి ధరలు చుక్కలను తాకుతూ నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. వెండి ధర కిలో ఇప్పుడు లక్ష దాటింది. అయితే దీపావళి నాటికి వెండి ధరలు మరింత పెరగవచ్చని.. దాదాపు రూ. లక్ష 30 వేలకు చేరుకుంటాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ రోజుల్లో వెండి పెట్టుబడిదారులను ఆకర్షిస్తోంది. నిరంతరం రికార్డులను బద్దలు కొడుతున్న వెండి ధరలు.. ఇప్పుడు కొత్త శిఖరాల వైపు కదులుతున్నాయి. ఈ దీపావళి నాటికి వెండి ధర కిలోకు రూ.1.30 లక్షలకు చేరుకుంటాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ అంచనా పెట్టుబడిదారులకే కాదు, సామాన్యులకు కూడా పెద్ద సంకేతం. కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ సురేష్ కేడియా ప్రకారం.. దీపావళి వరకు వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. వెండి ధర రూ. 1 లక్ష 25 వేల నుంచి రూ. 1 లక్ష 30 వేలకు పెరగవచ్చు. దీనికి ప్రపంచ మార్కెట్లో సాంకేతిక పురోగతి అతిపెద్ద కారణమని ఆయన పేర్కొన్నారు. అలాగే ఇటీవల అంతర్జాతీయ మార్కెట్లో వెండి ఔన్సుకు %వి%37 స్థాయిని తాకింది. ఇది ఒక ముఖ్యమైన కారణం అంతేకాదు అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడం పారిశ్రామిక డిమాండ్‌ను పెంచింది. క్లీన్ ఎనర్జీ, 5%+%



టెక్నాలజీ, ఎలక్ట్రిక్ వాహనాలు వంటి పారిశ్రామిక రంగాలలో వెండిని 53-56% వరకు ఉపయోగిస్తున్నారు. దీని కారణంగా వెండికి డిమాండ్ నిరంతరం పెరుగుతోంది. ప్రస్తుతం బంగారం వెండి నిష్పత్తి 91కి దగ్గరగా ఉందని,.. బంగారంతో పోలిస్తే వెండి ఇప్పటికీ పెట్టుబడికి ఆకర్షణీయంగా ఉందని ఇది చూపిస్తుందని అజయ్ కేడియా అన్నారు. చారిత్రాత్మకంగా ఈ నిష్పత్తి అరుదుగా 90 కంటే ఎక్కువగా ఉంది. అది తగ్గినప్పుడు, వెండి ధరలు పెరుగుతాయి. సిల్వర్ ఇన్స్టిట్యూట్ ఇటీవల నివేదిక ప్రకారం వెండి సరఫరా తగ్గడంతో పాటు రోజు రోజుకీ వెండికి డిమాండ్ పెరుగడం కూడా ధరల పెరుగుదలకు ఒక కారణం. మరోవైపు డిమాండ్ కు తగ్గట్లుగా వెండి సప్లయి లేదు.. ఈ కారణంగా వెండి లోటులో ఉన్న ఐదవ సంవత్సరం ఇది. ఈ లోటు వెండి ధరలను మరింత పెంచింది. వెండిలో పెట్టుబడులను ప్రోత్సహించడంలో ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ ముఖ్యమైన పాత్ర పోషించాయి. గతంలో ధన్ తేరస్ లేదా అక్షయ తృతీయ వంటి సందర్భాలలో మాత్రమే వెండిని కొనుగోలు చేసేవారు.. అయితే ఇప్పుడు ప్రజలు వెండిని మంచి పెట్టుబడిగా చూస్తున్నారు. డిజిటల్ వెండి , జుఖీల ద్వారా తక్కువ మొత్తంలో చిన్న పెట్టుబడిదారులు కూడా ఇందులో పాల్గొంటున్నారు. మ్యూచువల్ ఫండ్స్ కూడా వెండిని మల్టీ-అసెట్ ఫండ్లలో చేర్చడం ప్రారంభించాయి. ఇది వెండి పెట్టుబడి విషయంలో ప్రజాదరణను పెంచింది. ఈ ఏడాది చివరి నాటికి ముఖ్యంగా దీపావళి నాటికి వెండి ధర కిలోకి రూ.1.30 లక్షలకు చేరుకోవచ్చని కేడియా అంటున్నారు. గత 60 రోజుల్లో వెండి 24% రాబడిని ఇచ్చింది. ఇది ఇతర పెట్టుబడి ఎంపికల కంటే చాలా ఎక్కువ. పారిశ్రామిక డిమాండ్, సరఫరా లేకపోవడం, పెట్టుబడిదారులలో ఆసక్తి పెరుగుతున్న కారణంగా.. వెండి ధరల్లో ఈ పెరుగుదల కొనసాగే అవకాశం ఉంది. అదే సమయంలో బంగారం కంటే వెండి రాబడికి మంచి ఎంపికగా పరిగణించబడుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇది దీర్ఘకాలిక పెట్టుబడికి ఒక సువర్ణావకాశం. ఈ దీపావళికి మీరు పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేస్తుంటే.. వెండి ధరలపై దృష్టి పెట్టండి. ఎందుకంటే ప్రస్తుతం ఉన్న పరిస్థితులను పరిగణలోకి తీసుకుంటే వెండి ధర.. దాని రికార్డ్ ని అదే బీట్ చేసే స్టేజ్ కి చేరుకుంటుందని మార్కెటింగ్ రంగ నిపుణులు చెబుతున్నారు. ఇది రికార్డుల తర్వాత రికార్డులను సృష్టించగలదు.

## ధనవంతులను చేసిన స్టాక్స్!



స్టాక్ మార్కెట్లో పెట్టుబడిదారులకు గొప్ప రాబడిని ఇచ్చిన అనేక స్టాక్‌లు ఉన్నాయి. దేశంలోని ప్రముఖ మెటీరియల్ హ్యాండ్లింగ్, మౌలిక సదుపాయాల పరికరాల తయారీదారుల లో ఒకటైన లిమిటెడ్, దలాల్ స్ట్రీట్ పెట్టుబడిదారులకు అద్భుతమైన రాబడిని అందించింది. దాని షేర్లు పెరుగుతూనే ఉన్నాయి. రికార్డులను బద్దలు కొట్టాయి. ఇటీవలి కాలంలో భారత స్టాక్ మార్కెట్‌లో అతిపెద్ద సంపద సృష్టికర్తలలో ఒకటిగా ఉద్భవించాయి. రెండేళ్ల క్రితం రూ. 29 ట్రేడింగ్ ధర నుండి ఈ స్టాక్ 1,141% పెరిగి రూ.363.90 స్థాయికి చేరుకుంది. మార్కెట్లో పెట్టుబడి పెట్టేటప్పుడు మీరు మల్టీబ్యాగర్ స్టాక్‌లను కనుగొని వాటి రాబడిని చూడాలి. 2 సంవత్సరాల క్రితం రూ.29 ధర ఇప్పుడు రూ. 382 ధరకు చేరుకున్న మల్టీబ్యాగర్ స్టాక్ గురించి తెలుసుకుందాం. నేడు మల్టీబ్యాగర్ స్మాల్-క్యాప్ స్టాక్‌లు దృష్టి సారించాయి. గత 1 నెలలో కంపెనీ స్టాక్ 82.97% వరకు రాబడిని ఇచ్చింది. అదే సమయంలో ఇది 3 నెలల్లో 102.70% రాబడిని, 3 సంవత్సరాలలో 1096.06% రాబడిని ఇచ్చింది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 2,529.21 కోట్లు. చీూజులో ఈ స్టాక్ 2 సంవత్సరాలలో 1100% రాబడిని ఇచ్చింది. ఎవరైనా 2 సంవత్సరాల క్రితం ఈ స్టాక్‌లో రూ. 1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే నేడు ఆ మొత్తం రూ. 12,41,979 అయ్యేది.

# భారత కెప్టెన్ ఒక సూపర్ స్టార్.. కానీ అతడిని మిస్ అవుతారు: ఓలీ పోప్

టీమిండియాతో టెస్టు సిరీస్‌కు ముందు ఇంగ్లండ్ వైస్ కెప్టెన్ ఓలీ పోప్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఈ సిరీస్‌లో మైదానంలో ఎంతో యాక్టివ్‌గా ఉండే విరాట్ కోహ్లి సేవలను భారత్ మిస్ అవుతుందని పోప్ అభిప్రాయపడ్డాడు. అదేవిధంగా ప్రస్తుత భారత జట్టులో యంగ్ టాలెంటెడ్ ఆటగాళ్లు ఉన్నారని అతడు కొనియాడాడు. ఇంగ్లండ్ టూర్‌కు ముందు కోహ్లి టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సిరీస్‌కు వరకైనా కొనసాగాలని విరాట్‌ను సెలక్టర్లు కోరినప్పటికి అతడు మాత్రం తన మనసును మర్చుకోలేదు. అతడితో పాటు కెప్టెన్ రోహిత్ శర్మ కూడా రెడ్ బాల్ క్రికెట్‌కు వీడ్కోలు పలికి షాకిచ్చాడు. దీంతో టీమిండియా టెస్టు జట్టు కొత్త కెప్టెన్‌గా శుబ్‌మన్ గిల్ నియమితుడయ్యాడు. అదేవిధంగా సాయిసుదర్శన్, అర్ష్‌దీప్ సింగ్ వంటి యువ ఆటగాళ్లు తొలిసారి భారత టెస్టు జట్టులోకి చోటు దక్కగా.. కరుణ్ నాయర్ ఎనిమిదేళ్ల తర్వాత పునరాగమనం చేశాడు. ఇప్పటికే ఇంగ్లండ్‌పై గడ్డపై అడుగు పెట్టిన భారత జట్టు.. ప్రాక్టీస్‌లో మునిగితేలుతోంది. ఇంగ్లండ్ వంటి కఠిన పరిస్థితుల్లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలోని యంగ్ టీమిండియా ఎలా రాణిస్తుందో అందరూ ఆతృతగా ఎదురు చూస్తోంది. ఈ నేపథ్యంలో ఓలీ పోప్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "ఇది యువ భారత జట్టు. కానీ ఈ జట్టులో అద్భుతమైన ఆటగాళు ఉన్నారు. చాలా మందికి కౌంటీల్లో ఆడిన అనుభవం కూడా ఉంది. అదేవిధంగా కొత్త కెప్టెన్ శుబ్‌మన్ గిల్ టాలెంట్



కోసం మనందరికీ తెలుసు. అతడొక సూపర్ స్టార్. అయితే స్లిప్‌లో నిలబడి ప్రత్యర్థి బ్యాటర్లను ఏకగ్రాతను కోల్పోయేలా చేసే విరాట్ కోహ్లి సేవలను మాత్రం భారత్ కోల్పోతుంది. అయినప్పటికీ భారత జట్టు అన్ని విభాగాల్లో సమతూకంగా ఉంది. వారిని ఎదుర్కొనేందుకు మా ఆటగాళ్లు కూడా సిద్దంగా ఉన్నారు అని చెప్పుకొచ్చాడు. కాగా ఈ సిరీస్‌లో తొలి టెస్టు జూన్ 20 నుంచి 24 వరకు లీడ్స్ వేదికగా జరగనుంది.

## ఆసీస్ స్టార్ ఓపెనర్ అత్యంత చెత్త రికార్డు.. బుమ్రా సరసన

లార్డ్స్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియా ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా దారుణమైన ప్రదర్శన కనబరిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఖాతా తెరవకుండానే ఖవాజా పెవిలియన్‌కు చేరాడు. మార్నస్ లబుషేన్‌తో కలిసి ఆసీస్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన ఖవాజా.. ప్రోటీస్ బౌలర్లను ఎదుర్కొనేందుకు తీవ్ర ఇబ్బంది పడ్డాడు. ఈ క్రమంలో సౌతాఫ్రికా స్పీడ్‌స్టార్ కగిసో రబాడ బౌలింగ్‌లో స్లిప్‌లో క్యాచ్ ఇచ్చి ఖవాజా ఔటయ్యాడు. ఇక ఈ మ్యాచ్‌లో డకౌటైన ఖవాజా ఓ చెత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఐసీసీ టోర్నీ ఫైనల్లో అత్యధిక డకౌటైన ఆటగాడిగా జస్ప్రీత్ బుమ్రా, తిలకరత్నే దిల్షాన్, మెకల్లమ్ సరసన నిలిచాడు. బుమ్రా, దిలాన్ష్, మెకల్లమ్ ఐసీసీ ఈవెంట్ల ఫైనల్లో రెండు సార్లు డకౌట్ కాగా.. ఖవాజా సైతం సరిగ్గా రెండు సార్లు ఎటువంటి పరుగులు చేయకుండా ఔటయ్యాడు. కాగా ఆసక్తికరంగా డబ్ల్యూటీసీ ఫైనల్ 2023లో కూడా ఖవాజా డకౌటయ్యాడు.

ఐసీసీ టోర్నీ ఫైనల్లో అత్యధిక సార్లు డకౌటైన ఆటగాళ్లు వీరే..

జస్ప్రీత్ బుమ్రా - 2
తిలకరత్నే దిల్షాన్ - 2
ఉస్మాన్ ఖవాజా - 2
బ్రెండన్ మెకల్లమ్ - 2
మొయిన్ అలీ - 1

**కష్టాల్లో ఆసీస్..**

కాగా ఫైనల్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ బ్యాటర్లకు



సఫారీ పేసర్లు చుక్కలు చూపిస్తున్నారు. ప్రోటీస్ బౌలర్ల దాటికి కంగారులు కేవలం 67 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డారు. ఇప్పటివరకు రబాడ, జానెసన్ తలా రెండు వికెట్లు పడగొట్టారు.

# స్పోర్ట్స్

## డబ్ల్యూటీసీ టోర్నీ.. ఇండియాకు దక్కే ప్రైజ్‌మనీ ఎంతంటే?



**ముంబై :** వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ ఇవాళ ప్రారంభం అవుతోంది. దక్షిణాఫ్రియా, ఆస్ట్రేలియా జట్ల మధ్య లార్డ్స్‌లో టైటిల్ సమరం జరగనున్నది. డబ్ల్యూటీసీ విజేతలకు చెందిన ప్రైజ్‌మనీని గతంలోనే ఐసీసీ ప్రకటించింది. అయితే విజేత, రన్నరప్ జట్లతో పాటు మూడో స్థానంలో నిలిచిన టీమిండియా జట్టుకు ఎంత ప్రైజ్‌మనీ దక్కుతుందో ఇప్పటికే వెల్లడించారు. టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్లోకి ఇండియా ప్రవేశించలేదు. కానీ ఆ జట్టుకు ప్రైజ్‌మనీలో భాగంగా 12.33 కోట్లు ఇవ్వనున్నారు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య జరిగే మ్యాచ్‌లో విజేతకు 3.6 మిలియన్ల డాలర్లు ఇవ్వనున్నారు. ఇక రన్నరప్ జట్టుకు 2.1 మిలియన్ల డాలర్ల ప్రైజ్‌మనీ ఇస్తారు. రెండేండ్లపాటు 9 జట్ల మధ్య హెూరాహెూరీగా సాగిన డబ్ల్యూటీసీ సైకిల్‌లో 69.44 శాతంతో అగ్రస్థానం దక్కించుకున్న దక్షిణాఫ్రికా.. 19 టెస్టులాడి 13 విజయాలు, 67.54 శాతంతో రెండో స్థానంలో నిలిచిన ఆస్ట్రేలియా.. టైటిల్ కోసం నేటి నుంచి అమీతుమీ తేల్చుకోనున్నాయి. ప్యాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని ఆస్ట్రేలియా జట్టు టైటిల్‌ను నిలబెట్టుకునేందుకు ప్రయత్నించనున్నది. 2023 జూన్‌లో జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్లో ఇండియాను ఓడించి ఆస్ట్రేలియా టైటిల్ నెగ్గిన విషయం తెలిసిందే. ఇక తొలిసారి డబ్ల్యూటీసీ టైటిల్ గెలిచి చరిత్ర సృష్టించాలని టెంబ బవుమా నేతృత్వంలోని దక్షిణాఫ్రికా ప్రయత్నిస్తోంది.

# ప్రభాస్ ఫౌజీ షూట్‌లో జాయిన్ అయిన పాపులర్ డైరెక్టర్ కమ్ యాక్టర్

గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్ అభిమానుల కోసం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడనే సంగతి తెలిసిందే. వీటిలో ఒకటి హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న 'ఫౌజీ%- ఒకటి. ఇమాన్వీ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ కొనసాగుతోంది. కాగా ఈ మూవీ నుంచి అదిరిపోయే క్రేజీ వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. ఇందులో టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ కీలక పాత్రలో నటిస్తుండగా.. రాహుల్ రవీంద్రన్ ఫౌజీ షూటింగ్ సెట్స్‌లో జాయిన్ అయ్యాడు. అయితే ఫౌజీలో రాహుల్ రవీంద్రన్ ఎలాంటి పాత్రలో నటించబోతున్నాడన్నది మాత్రం సస్పెన్స్‌గా మారింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్ సైనికుడిగా కనిపించ నున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ టాక్. ఫౌజీ స్వాతంత్ర్యానికి పూర్వం జరిగే కథతో ఉండనుందని.. ఇందులో ప్రభాస్ బ్రిటీష్‌వారి సైనికుడిగా కనిపించనున్నాడని వార్తలు చక్కర్లు కొడుతుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ చిత్రానికి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రభాస్ మరోవైపు మారుతి డైరెక్షన్‌లో రాజాసా బ్ చేస్తున్నాడని తెలిసిందే.





# మాట పోయి మనిషి బతికినా.. పోయినట్టే లెక్క'

టాలీవుడ్ హీరో నితిన్ హీరోగా నటిస్తోన్న తాజా చిత్రం తమ్ముడు. ఈ సినిమాకు శ్రీరామ్ వేణు దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో సప్తమి గౌడ, వర్ష బొల్లమ్మ హీరోయిన్లుగా నటించారు. ఈ మూవీ ద్వారా లయ టాలీవుడ్‌లో రీ ఎంట్రీ ఇస్తోంది. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో దిల్‌రాజు, శిరీష్ నిర్మించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. బ్యాంగర్ ఫ్రమ్ తమ్ముడు పేరుతో రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్ చూస్తే అక్క కోసం తమ్ముడు చేసే పోరాటం నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ట్రైలర్ చివర్లో వచ్చే 'మాట పోయి మనిషి బతికినా.. మనిషి పోయినట్టే లెక్క.. మాట బతికి మనిషి పోతే.. మనిషి బతికున్నట్లే లెక్క' అనే డైలాగ్ ఆడియన్స్‌లో అంచనాలు పెంచుతోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం జూలై 4న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ చిత్రంలో సౌరభ్ సచ్‌దేవా, హరి తేజ, శ్రీకాంత్ అయ్యంగార్, టెంపర్ వంశీ, చమ్మక్ చంద్ర కీలక పాత్రల్లో నటించారు.

# శారీలో తళుక్కుమన్న సమంత..



# అక్కడ 'డా డా'.. ఇక్కడ 'పా పా'

తమిళ, మలయాళ, కన్నడ చిత్రాలకు తెలుగులో మంచి ఆదరణ ఉంది. అందుకే అక్కడ హిట్టయిన చిత్రాలన్నీ తెలుగులోనూ రలీజ్ అవుతుంటాయి. అలా తెలుగులో రిలీజ్ కాబోతున్న తమిళ బ్లాక్ బస్టర్ చిత్రమే డాడా. కవిన్, అపర్ణా దాస్ జంటగా నటించిన ఈ చిత్రం తమిళ్‌లో రిలీజై బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు ఇదే చిత్రం తెలుగులో పాపా పేరుతో రిలీజ్ కాబోతుంది. ఈ చిత్రానికి గణేష్ కె బాబు దర్శకత్వం వహించారు. "పా పా" చిత్రాన్ని జేకే ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై నిర్మాత నీరజ కోట తెలుగు ఆడియెన్స్ ముందుకు తీసుకొస్తున్నారు. ఈ నెల 13న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. మంగళవారం ఈ చిత్రం ట్రైలర్ ను ప్రముఖ దర్శకులు ఎ. కోదండరామిరెడ్డి, బి. గోపాల్ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు ఎ. కోదండరామిరెడ్డి మాట్లాడుతూ - ఈ చిత్రంలో హీరో హీరోయిన్స్ తో పాటు వారి బాబు పాత్రకు చాలా ఇంపార్టెన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. మంచి ఎమోషనల్ ఫ్యామిలీ మూవీగా ప్రేక్షకుల్ని ఈ సినిమా ఆకట్టుకోవాలి కోరుకుంటున్నాను' అన్నారు. దర్శకుడు బి.గోపాల్ మాట్లాడుతూ -బడ్జెట్ లో చేసిన తమిళ చిత్రాలు కూడా తెలుగులో మంచి వసూళ్లు చేసిన సందర్భాలు ఉన్నాయి. "డా డా " సినిమా తమిళంలో 42 కోట్ల రూపాయలు వసూలు చేసింది. అలాగే తెలుగులో "పా పా" పేరుతో ఈ సినిమా రిలీజ్ అవుతోంది. సాంగ్స్ బాగున్నాయి, ట్రైలర్ ఆకట్టుకుంది. ఎమోషన్స్, ఫ్యామిలీ డ్రామా బాగున్నాయి. ఈ సినిమా మంచి విజయం సాధించి నిర్మాత నీరజ కోట గారికి పేరు, డబ్బు తీసుకురావాలని కోరుకుంటున్నా' అన్నారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.